


# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY






PUBLISHED FROM KURNOOL ఎడిటర్: ఆవుల విజయ భాస్కర రెడ్డి శుక్రవారం 04 ఫిబ్రవరి 2022 సంపుటి : 03 సంచిక : 153 పేజీలు : 4 వెల : రూ 3-00


# ఉప్పెనలా తరలివచ్చిన ఉద్యోగులు

వేలాదిమంది ఉద్యోగుల రాకతో క్రిక్కిరిసిన విజయవాడ
రహదారుల్లో ఎక్కడిక్కడే నిలిచిపోయిన ట్రాఫిక్
బి.ఆర్.టి.ఎస్ రోడ్డు పొడవునా ట్రాఫిక్ జామ్
ఉద్యోగులను అడ్డుకునే ప్రయత్నాలు విఫలం
పోలీసుల నిర్బంధాన్ని సైతం లెక్క చేయని ఉద్యోగులు
పలువురు మారువేషాల్లో విజయవాడకు చేరిక
ఉద్యోగుల ఐక్యతకు ఇది నిదర్శనమన్న జెఎసి నేతలు



విజయవాడ,ఫిబ్రవరి3 ఉద్యోగుల పిలుపుతో చలో విజయవాడకు ఉద్యోగులు ఉప్పెనలా తరలివచ్చి అష్టదిగ్బంధనం చేయడంతో బెజవాడ నగరం కిక్కిరిసిపోయింది. ఉద్యోగులు భారీగా తరలి రావడంతో బి.ఆర్.టి.ఎస్ రోడ్డు పొడవునా సుమారు మూడున్నర కిలోమీటర్ల మేర ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. విజయవాడ నగరం మొత్తం జనంతో నిండిపోయింది. ఎటుచూసినా భారీగా తరలివచ్చిన ఉద్యోగులతో కిటకిటలాడింది. పోలీసులు ఎంతగా నిర్బంధం విధించినా ఉద్యోగులు లెక్కచేయకుండా తరలి వచ్చారు. కొందరు నిర్బంధాలన్ని లెక్కచేయకుండా మారువేషాల్లో విజయవాడ చేరుకున్నారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున తరలిరావడంతో రహదారులు మూసుకుని పోయాయి. దీంతో పోలీసులు పలు మార్గాలు నుంచి ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టారు. పీఆర్సీ సాధన సమితి నేతల ఛలో విజయవాడ సభ బీఆర్టీఎస్ రోడ్డులో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ఉద్యోగులు, ఉపాధ్యాయులు భారీగా తరలి వచ్చారు. చలో విజయవాడ ర్యాలీకి ఉద్యోగ ఉపాధ్యాయులు తరలి రావడంతో పోలీసులకు ముచ్చెమటలు పట్టాయి. రాష్ట్రం నలుమూలల నుంచి వేలాదిగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు విజయవాడ చేరుకున్నారు. పోలీసు నిర్బంధాలను ఛేదించుకుని విజయవాడలోని.. ఎన్జీవో భవన్ వద్దకు ఒక్కసారిగా వేలాదిమంది ఉద్యోగులు దూసుకొచ్చారు. పెద్దఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీగా ముందుకు సాగారు. బీఆర్టీఎస్ రోడ్డు వైపు నినాదాలతో ముందుకు సాగారు. అణచివేస్తే ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడుతుందని ఉద్యోగులు హెచ్చరించారు. పోలీసులు గుర్తు పట్టకుండా మారువేషాల్లో కొందరు ఉద్యోగులు, ఉపాధ్యాయులు తరలివచ్చారు. కొందరు రైతు వేషధారణలో.. మరికొందరు కూలీలుగా సంచులు పట్టుకుని విజయవాడ చేరుకున్నారు. పీఆర్సీ విషయంలో ఉద్యోగులను ప్రభుత్వం దగా చేసిందని ఉద్యోగ సంఘాలు ఆరోపించాయి. పాత జీతాలు వేస్తే చాలని.. కొత్త పీఆర్సీ వద్దంటూ ఉద్యోగులు నినాదాలు చేశారు. బీఆర్టీఎస్ రోడ్డుకు చేరుకున్న ఉద్యోగులు, పెన్షనర్లను పోలీసులు అదుపులోకి తీసుకుంటున్నారు. ప్రభుత్వ మొండి వైఖరి నశించాలని ఉద్యోగ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. నగరంలోని హోటళ్లు, లాడ్జీలను.. .పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఛలో విజయవాడ భాగంగా వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన సుమారు 200 మంది ఉద్యోగులను ఆరెస్టు చేసి అజీత్ సింగ్ నగర్ పోలీసు స్టేషన్‌కు తరలించారు.

# ఆఫ్ లైన్ బోధనతో పాటు ఆన్లైన్ బోధన కూడా కొనసాగించాలి

## తెలంగాణ హైకోర్టు

హైదరాబాద్ : విద్యా సంస్థల్లో ఆఫ్ లైన్ బోధనతో పాటు ఆన్లైన్ బోధన కూడా కొనసాగించాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. రాష్ట్రంలో కరోనా పరిస్థితులపై గురువారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ నెల 20 వరకు ప్రత్యక్ష తరగతులతో పాటు ఆన్లైన్ బోధన కొనసాగించాలని ధర్మాసనం స్పష్టం చేసింది. మరోవైపు, హైదరాబాద్లో మార్కెట్లు, బార్లు, రెస్టారెంట్ల వద్ద కొవిడ్ నిబంధనలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఏం చర్యలు తీసుకున్నారో తెలపాలని పేర్కొంది. సమ్మక్క జాతరలో కొవిడ్ నియంత్రణ చర్యలు అమలు చేయాలని స్పష్టం చేసింది.



సమతామూర్తి సహస్రాబ్ది వేడుకల్లో కొవిడ్ నిబంధనలు అమలయ్యేలా చూడాలని ఏజీకి హైకోర్టు ఆదేశించింది. నిర్లక్ష్యం కారణంగా కరోనా ప్రబలకుండా చర్యలు తీసుకోవడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొంది. ఈ అంశాలపై రెండు వారాల్లో నివేదిక సమర్పించాలని హైకోర్టు ఆదేశం కరోనా పరిస్థితులపై కేసు విచారణ ఫిబ్రవరి 20కి వాయిదా వేసింది.

# ఎంఈవో పోస్టు భర్తీకి సీఎం గ్రీన్ సిగ్నల్



అమరావతి ఫిబ్రవరి 3 (న్యూస్ పల్స్) పాఠశాల విద్యాశాఖపై క్యాంప్ కార్యాలయంలో సీఎం వైయస్.జగన్ మోహన్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. నూతన విద్యావిధానం అమలు, కొత్తగా వర్గీకరించిన ఆరు రకాల స్కూళ్లు, అందులో ఉండాల్సిన సిబ్బంది తదితర అంశాలపై అధికారులు సీఎంకు వివరాలు అందించారు. 3 కి.మీ.లోపలే హైస్కూల్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం.ఈ మార్గదర్శకాలను అనుసరించే మ్యాపింగ్ చేస్తున్నాం. రాష్ట్రస్థాయిలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సహా అధికారులకు అవగాహనకోసం వర్క్షాపు నిర్వహించాం. జిల్లాలస్థాయిలో కూడా నిర్వహించమని కోరారు, ఇవికూడా ఏర్పాటు చేస్తాం. వర్క్షాపుల్లో వచ్చిన సలహాలు, సూచనలను పరిగణలోకి తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ వచ్చే విద్యాసంవత్సరం (జూన్) నాటికి నూతన విద్యావిధానానికి అనుగుణంగా అన్ని సంస్కరణలు పూర్తిగా అమల్లోకి రావాలి. విద్యార్థుల సంఖ్యకు తగిన నిష్పత్తిలో టీచర్లు ఉండాలి. సబ్జెక్టుల వారీగా టీచర్లు కూడా ఉండాలి. నూతన విద్యావిధానంలో ఏర్పాటవుతున్న స్కూల్స్ కారణంగా సుమారు 22 వేలమందికిపైగా ఉపాధ్యాయులకు ప్రమోషన్లు వస్తాయని అన్నారు. వీరందరికీ ఎస్జీటీ నుంచి స్కూల్ అసిస్టెంట్లుగా ప్రమోషన్లు ఇవ్వాలి. వీరి సామర్థ్యాలను మెరుగుపరిచేలా తగిన చర్యలు తీసుకోవాలి. స్కూళ్లలో సరిపడా సిబ్బంది ఉన్నప్పుడే పురోగతి కనిపిస్తుంది. ప్రమోషన్లు, బదిలీలు ఇవన్నీకూడా పూర్తిచేసి జూన్నాటికి నూతన విద్యావిధానం సంస్కరణలు పూర్తిగా అమల్లోకి రావాలని అన్నారు.ప్రతి మండలానికి ఒక హైస్కూల్ను జూనియర్ కాలేజీగా తీర్చిదిద్దుదామని అనుకున్నాం. ఇప్పుడు ప్రతి మండలానికి రెండు స్కూళ్లను 2 జూనియర్ కాలేజీలుగా మార్చండి. ఒకటి కో ? ఎడ్యుకేషన్ కోసం అయితే, ఒకటి బాలికలకోసం జూనియర్ కళాశాలగా మార్చాలి. ఎస్ఈఆర్టీ ఇచ్చిన సిఫార్సులు అన్నీకూడా అమల్లోకి రావాలని అన్నారు. మండల రీసోర్స్ సెంటర్ పేరును మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంగా మార్చేందుకు సీఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఎండీఓ పరిధిలో కాకుండా ఎంఈవోకే నేరుగా డ్రాయింగ్ అధికారాలు వుంటాయి. ఇకపై విద్యాసంబంధిత కార్యకలాపాలు ఎంఈవోకే అప్పగిస్తూ ఎస్ఈఆర్టీ సిఫార్సుకు సీఎం ఆమోదం తెలిపారు. ఎంఈఓ పోస్టుల భర్తీకి సీఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. పలురకాల ఆప్స్ కన్నా... రియల్టైం డేటా ఉండేలా, డూప్లికేషన్ లేకుండా చూడాలన్న ఎస్ఈఆర్టీ సిఫార్సును అమల్లోకి తీసుకురావాలి. అటెండెన్సు ఫిజికల్గా కాకుండా ఆన్లైన్ పద్ధతుల్లో తీసుకోవాలన్న సిఫార్సునూ అమలు చేయాలి. విద్యార్థుల మార్కులనూ ఆన్లైన్లో ఎంట్రీచేయాలి. హెడ్మాస్టర్లను పలు రకాల మీటింగులు కాకుండా సమన్వయంకోసం నెలకు ఒకే సమావేశం ఏర్పాటు చేయాలన్న ఎస్ఈఆర్టీ సిఫార్సుకు సీఎం ఆమోదం తెలిపారు. స్కూళ్ల నుంచి ఫిర్యాదుల పరిష్కారంపై వెంటనే చర్యలు తీసుకోవాలి. సదుపాయాల లేమి, మౌలిక వసతుల మరమ్మతులు తదితర అంశాలపై వెంటనే చర్యలు తీసుకోవాలి. నాడు నేడులో ఏర్పాటుచేసిన ఏ సదుపాయాల్లో ఎలాంటి సమస్యవచ్చినా వెంటనే చర్యలు తీసుకోవాలి. స్కూళ్ల నిర్వహణ, టాయిలెట్స్, తాగునీరు వీటి నిర్వహణపైన ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సీఎం ఆదేశించారు.ఈ సమీక్షా సమావేశంలో పాఠశాల విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, సీఎస్ డాక్టర్ సమీర్ శర్మ, పాఠశాల విద్యాశాఖ స్పెషల్ సీఎస్ బుడితి రాజశేఖర్, మహిళా,శిశు సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ఏ ఆర్ అనురాధ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# చలో విజయవాడలో ఉద్యోగుల నిరసనలపై జగన్ ప్రభుత్వ తీరు దుర్మార్గం

ప్రభుత్వంలో భాగమైన ఉద్యోగులను ఉగ్రవాదుల్లా అరెస్టులు చేస్తారా ?
విశ్వసనీయతపై ఉద్యోగుల ప్రశ్నలకు సిఎం జగన్ సమాధానం చెప్పాలి?
వైసిపి ప్రభుత్వం రివర్స్ పిఆర్సిని వెనక్కి తీసుకోవాలి.....
నియంతృత్వం వీడి పరిష్కారం చూపాలి
లక్షల మంది సమస్యపై అహంకారంతో కాకుండా...ఆలోచనతో స్పందించాలి
టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు స్పందన



అమరావతి ఛలో విజయవాడలో పాల్గొనే ఉద్యోగుల విషయంలో జగన్ సర్కారు అనుసరించిన అణిచివేత తీరును టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తీవ్రంగా తప్పు పట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులను ముందస్తు అరెస్టులు చెయ్యడం దుర్మార్గం అన్నారు. ఉద్యోగుల నిరసనలపై గతంలో ఏ ప్రభుత్వం ఇలా నియంతృత్వంగా వ్యవహరించలేదని అన్నారు. పిఆర్ సి విషయంలో ప్రభుత్వం చేసిన మోసంపై నిరసన తెలిపే హక్కు ఉద్యోగులకు లేదా అని ప్రశ్నించారు. శాంతియుత నిరసనలకు వస్తున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు, సంఘాల ప్రతినిధులను తీవ్రవాదుల్లా అరెస్టులు చేసిన తీరు పై మండి పడ్డారు. వారు రాష్ట్ర ప్రజలు కాదా...రాష్ట్రంలో భాగస్వాములు కాదా అని చంద్రబాబు ప్రశ్నించారు. రాజకీయ పక్షాలపై పెట్టినట్లు ఉద్యోగులపై గృహ నిర్బంధాలు సిఎం జగన్ వైఖరిని స్పష్టం చేస్తున్నాయని చంద్రబాబు అన్నారు. పాఠశాలల వద్ద పోలీసు పహారా పెట్టి ఉపాధ్యాయులను నిర్బందించడం... విద్యార్థుల ముందు టీచర్లను అవమానించడమే అని చంద్రబాబు అన్నారు. ఉద్యోగులు అంటే ప్రభుత్వంలో భాగమన్న విషయాన్ని సిఎం జగన్ గుర్తించాలన్నారు. లక్షల మంది సమస్యపై ప్రభుత్వం అహంకారంతో కాకుండా ఆలోచనతో వ్యవహరించాలని సూచించారు. ప్రతి సందర్భంలో ఉద్యోగులను అవమానించే విధంగా సిఎం జగన్ ప్రవర్తించడం వల్లనే ఈ స్థాయి నిరసనలు జరిగాయన్నారు. మాయ మాటలతో ప్రజలను, ఉద్యోగులను మోసం చేసి అధికారంలోకి వచ్చిన జగన్....ఇప్పుడు అంకెల గారడీతో జీతాలు తగ్గించలేదని మళ్లీ మోసం చేస్తున్నారు అన్నారు. ప్రతిపక్ష నేతగా జగన్ ఇచ్చిన హామీలను ఉద్యోగులు ప్రశ్నించడమే తప్పా అని అన్నారు. జగన్ విశ్వసనీయతపై కడుపుమండిన ఉద్యోగులు అడిగిన ప్రశ్నలకు సిఎం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం ఏర్పాడిన కొత్తలో, తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఉన్నా తాము 43 శాతం ఫిట్మెంట్ ఇచ్చామని.....కానీ జగన్ సర్కార్ ఐఆర్ కంటే తక్కువ ఫిట్మెంట్ ఇచ్చి జీతాలు రికవరీ చెయ్యడం దేశంలోనే ఇప్పటి వరకు జరగలేదని విమర్శించారు. ఉద్యోగులు కొత్త పిఆర్సి వద్దు...పాత జీతమే ఇవ్వండి అంటున్నారంటే....ప్రభుత్వం ఎలా మోసం చేసిందో అర్థమవుతుందన్నారు. ప్రభుత్వం భేషజాలు పక్కన పెట్టి....ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని టిడిపి అధినేత చంద్రబాబు డిమాండ్ చేశారు.

# గ్రామాభివృద్దే ప్రభుత్వ ధ్యేయం

## మంత్రి కన్నబాబు



కాకినాడ ఫిబ్రవరి 2, (న్యూస్ పల్స్) గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని. రాష్ట్ర మంత్రివర్యులు కురసాల కన్నబాబు తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా కాకినాడ రూరల్ నియోజకవర్గం లోని కరప మండలంలో వలసపకల గ్రామ సచివాలయాన్ని సందర్శించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సచివాలయం సిబ్బంది వాలంటీర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వాసంశెట్టి రామారావు, ఎం.పీ.టీ.సీ. పాలిక శీను, జడ్పీటీసీ సభ్యుడు సుబ్బారావు , ఎం.పీ.పీ. పెంకే శ్రీలక్ష్మి సత్తిబాబు, మండల వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షుడు చింతా ఈశ్వరరావు, అధిక సంఖ్యలో వివిధ గ్రామాల సర్పంచులు ,ఎంపీటీసీలు, మండల స్థాయి అధికారులు, పాల్గొన్నారు

# రైతులకు రుణమాఫీ చేసింది బీజేపీనే: అమిత్ షా




లఖ్‌నవూ: రైతులకు రుణమాఫీ చేసింది భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ప్రభుత్వమేనని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాష్ట్రంలోని ఏర్పాలు చేసిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో అమిత్ షా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు బీజేపీ ఎంతగానో చేసిందని, గత ప్రభుత్వ హయాంలో రైతులను దోచుకోవడం తప్పితే చేసిందేమీ లేదని విమర్శించారు."చక్కెర రైతులకు ఒక లక్షా 48 వేల కోట్ల రూపాయలు చెల్లింపులు చేశాం. ముడి చక్కెర దిగుమతిపై సుంకం విధించడంతో చెరకు రైతులకు ముందస్తు చెల్లింపులు చేసింది. అలాగే చెరకు, చక్కెర ధరలను పెంచాము. ఇథనాల్ ఫ్యాక్టరీలను ఏర్పాటు చేసి చెరుకు ఫ్యాక్టరీలను ప్రోత్సహించే పని బిజెపి ప్రభుత్వం చేసింది" అని అమిత్ షా అన్నారు. ఇక గత ప్రభుత్వాలను ప్రస్తావిస్తూ అమిత్ షా తీవ్ర విమర్శలు గుప్పించారు. బీఎస్పీ, ఎస్పీ ప్రభుత్వాల హయాంలో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ఆ ప్రభుత్వాల సమయంలో రైతు ఆత్మహత్యలు అనేకంగా చూసేవాళ్లమని, కానీ బీజేపీ అధికారంలోకి వచ్చాక ఉత్తరప్రదేశ్‌లో అలాంటివేమీ కనిపించడం లేదని అమిత్ షా అన్నారు.

# జిన్నా సెంటర్ లో జాతీయ జెండా ఆవిష్కరణ

## హోం మంత్రి సుచరిత హాజరు

గుంటూరు ఫిబ్రవరి 2, (న్యూస్ పల్స్) ఓల్డ్ గుంటూరు జిన్నా టవర్ వద్ద జరిగిన జాతీయ జండా ఆవిష్కరణ కార్యక్రమంలో హోంమంత్రి మేకతోటి సుచరిత ముఖ్యఅతిథిగా హాజరయయారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు లేళ్ళ అప్పిరెడ్డి, డొక్కా మాణిక్య వరప్రసాద్, ఎమ్మెల్యేలు ముస్తఫా, మద్దాలి గిరి, మేయర్ కావటి మనోహర్ నాయుడు, మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల రెడ్డి, జియా ఉద్దీన్, చంద్రగిరి ఏసురత్నం, రాము, ఇతర వైస్సార్సీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ ఎందరో మహానుభావులు చేసిన త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా, స్వతంత్ర్యాలను అనుభవిస్తున్నాము. గుంటూరు నగరంలో జిన్నా టవర్ కు చాలా ప్రత్యేక స్థానం ఉంది. జిన్నా టవర్ కట్టే సమయానికి ఇక్కడ చాలా మంది పుట్టి వుండరు. స్వాతంత్రానికి ముందు భారత ప్రజల ఐక్యతకు చిహ్నంగా జిన్నా టవర్ ను నిర్మించడం జరిగింది. భారత సరిహద్దుల్లో వీర జవాన్ లు కాపలా ఉండటం వలనే మనమందరం ప్రశాంతంగా నిద్ర పోగలుగుతున్నాము. ఈ జవాన్ లలో హిందువులు, ముస్లింలు, క్రిస్టియన్, సిక్కులు లు ఇలా ప్రతి ఒక్కరూ వుంటారు.



# ఉద్యోగులకు చంద్రబాబు ఏం ఉద్ధరించారు?: మంత్రి బొత్స

విజయవాడ: ఉద్యోగుల సమస్యలపై చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. మొదటి నుంచి చర్చలకు ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, జీతాలు ప్రాసెస్ చేశాక ఆపమని చెప్పడం భావ్యం కాదన్నారు. పీఆర్సీ అమలులో సమస్యలుంటే చర్చిస్తామని తెలిపారు.ఉద్యోగుల ఆందోళనపై ప్రభుత్వం సంయమనంగా వ్యవహరించిందన్నారు. కోవిడ్ జాగ్రత్తలు పాటించమని చెప్పాం. ఉద్యోగులతో పోలీసులు సంయమనంగానే వ్యవహరించారని" బొత్స అన్నారు. ఉద్యోగులకు చంద్రబాబు ఏం ఉద్ధరించారు. ఉద్యోగులకు చంద్రబాబు కంటే ఎక్కువగానే మేలు చేశామని" మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు.



# సంపాదకీయం

శుక్రవారం 04 ఫిబ్రవరి 2022

## నదుల అనుసంధానం వైపు అడుగులు

కేంద్ర బడ్జెట్‌ను సమర్పించిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. భారతదేశంలో ఐదు నదుల అనుసంధానం ప్రాజెక్టులను ప్రతిపాదించారు. ఐదు ప్రాజెక్టులలో మూడు దక్షిణ భారతదేశంలోని కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలలో నదుల అనుసంధానానికి సంబంధించినవి. వీటికి సంబంధించి డీపీఆర్‌లు ఖరారయ్యాయని, అన్ని రాష్ట్రాలతో ఏకాభిప్రాయం కుదిరిన తర్వాత ప్రాజెక్టు అమలుకు కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందని ఆర్థిక మంత్రి ప్రకటించారు. కాగా, దక్షిణాది రాష్ట్రాల్లో కేంద్ర ప్రతిపాదించిన నదుల అనుసంధానం ప్రాజెక్టులు గోదావరి–కృష్ణా, కృష్ణా–పెన్నా, పెన్నా–కావేరి నదులు. ఫిబ్రవరి 2020లో, అప్పటి జలశక్తి మంత్రిత్వ శాఖ గోదావరి, కృష్ణా, కావేరిలను కలిపే డీపీఆర్ ముసాయిదా సిద్ధంగా ఉందని పేర్కొంది. గోదావరి నుంచి 247 టీఎంసీల నీటిని కృష్ణా, పెన్నార్, కావేరి బేసిన్‌లోని దక్షిణ ప్రాంతాలకు మళ్లించవచ్చని ముసాయిదా నివేదిక పేర్కొంది. వాస్తవానికి నదుల అనుసంధానం ప్రాజెక్ట్ కొత్తదేం కాదు. అనేక దశాబ్దాలుగా ఈ అంశం పరిశీలనలో. సంబంధిత రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం లేకపోవడం వల్ల ఈ ప్రాజెక్టు అమలులో జాప్యం జరిగుతోంది. గోదావరి–కృష్ణా భారతదేశంలో మూడవ అతిపెద్ద నది అయిన గోదావరి మహారాష్ట్రలోని నాసిక్‌లో పుట్టింది. ఈ నది మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా మీదుగా ప్రవహిస్తుంది. ఇక దేశంలో నాల్గవ అతిపెద్ద నది కృష్ణా. ఇది కూడా మహారాష్ట్రలోని మహాబలేశ్వర్‌లో పుట్టింది. అలా మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మీదుగా ప్రవహిస్తూ బంగాళాఖాతంలో కలుస్తుంది. అయితే, ఏటా భారీ వరదలు వచ్చే గోదావరిని, నీటి ప్రవాహం సరిగా లేని కృష్ణా నదిని అనుసంధానం చేయాలనే ప్రతిపాదన 1970ల నుంచి ఉంది. 2016 సంవత్సరంలో రాయలసీమ ప్రాంతానికి సాగునీరు, తాగునీటి అవసరాలను తీర్చేందుకు ఉద్దేశించిన పట్టిసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రెండు నదులను అనుసంధానం చేయడంతో దశాబ్దాల నాటి సమస్య మళ్లీ పురుడుపోసుకుంది. నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ ద్వారా ద్వీపకల్ప నదుల అనుసంధానం సాధ్యాసాధ్యాల నివేదిక ప్రకారం.. ఈ ప్రాజెక్ట్ మహానది బేసిన్, గోదావరి బేసిన్‌ల మిగులు జలాలను కృష్ణా, పెన్నార్, కావేరి బేసిన్‌లకు మళ్లించడం లక్ష్యంగా పేర్కొంది. ముఖ్యంగా మహానది, గోదావరి నుండి మిగులు జలాలను మూడు లింక్‌లు ద్వారా అంటే ఇచ్చంపల్లి ? నాగార్జున సాగర్, ఇచ్చంపల్లి–పులిచింతల, పోలవరం–విజయవాడ ద్వారా కృష్ణాకు మళ్లించాలనేది ప్రణాళిక. కృష్ణ–పెన్నా.. పెన్నా నది చిక్కబళ్లాపురలోని నంది కొండలలో పుట్టి.. కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ మీదుగా ప్రవహిస్తుంది. ఇది 597 కిలోమీటర్లు ప్రవహించి బంగాళాఖాతంలో కలుస్తుంది. అయితే, కృష్ణా ? పెన్నా నది అనుసంధానం అనేది.. మహానది ? గోదావరి ? కృష్ణా ? పెన్నా ? కావేరి నదుల అనుసంధాన వ్యవస్థలో ఒక భాగం. అధికారిక నివేదిక ప్రకారం.. ఈ నదుల అనుసంధానాని మూడు లింక్‌లు ప్రతిపాదించారు. కృష్ణా (ఆల్మట్టి) ? పెన్నా, కృష్ణా (శ్రీశైలం) ? పెన్నా, కృష్ణా (నాగార్జునసాగర్) ? పెన్నా (సోమశిల). కృష్ణా (ఆల్మట్టి) ? పెన్నా లింక్ కృష్ణా, పెన్నా బేసిన్ ఆవల వినియోగం కోసం కృష్ణా నుంచి 1980 ఓఓ3(మైక్రో లీటర్) చొప్పున జలాలను మళ్లించడానికి ప్రతిపాదించారు. ఆల్మట్టి డ్యాం కుడి కాలువ నుండి 587.175 కి.మీ పొడవైన లింక్ కెనాల్‌తో కర్ణాటకలోని బాగల్‌కోట్, విజయపుర, కొప్పల్, బళ్లారి, రాయచూర్ జిల్లాలు, ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాల గుండా వెళుతుంది. చివరకు పెన్నా నదికి ఉపనది అయిన మద్దిలేరు నదిలో కలుస్తుంది. పెన్నా–కావేరి.. పెన్నా నుండి, కావేరి నది దిగువన తమిళనాడులోని గుండార్ బేసిన్ వరకు ఉన్న ప్రాంతాల నీటి డిమాండ్లను తీర్చడానికి సోమశిల ? గ్రాండ్ అనికట్ లింక్, దక్షిణ కావేరి ? వైగై ? గుండార్ లింక్ కెనాల్ ద్వారా కావేరి నది వైపు నీటిని మళ్లించాలని ప్రతిపాదించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరు జిల్లాలో పెన్నా నదిపై నిర్మించిన సోమశిల డ్యామ్ నుండి 8,565 ఓఓ3 సామర్థ్యంతో నీటిని మళ్లించాలని ప్రతిపాదించారు. ఈ లింక్ కెనాల్ ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో 4,91,200 హెక్టార్ల విస్తీర్ణానికి సాగునీటిని అందిస్తుంది. తమిళనాడు, పుదుచ్చేరిలోని తిరువళ్లూరు, కాంచీపురం, వెల్లూరు, తిరువణ్ణామలై, విల్లుపురం, కడలూరు జిల్లాలకు కూడా నీరు అందుతుంది. సాగునీటి కోసం కాకుండా.. చెన్నై నగరానికి భవిష్యత్తులో గృహ మరియు పారిశ్రామిక నీటి అవసరాలకు నీటిని అందించడానికి కూడా ప్రతిపాదనలు చేశారు. ప్రాజెక్టు అమలులో ఎందుకు జాప్యం.. నదుల అనుసంధానానికి సంబంధించి ప్రతిపాదనలు ఏళ్లుగా ఉన్నప్పటికీ.. ఇప్పటికీ ఈ ప్రాజెక్టులో జాప్యం జరుగుతోంది. నదీ ప్రవాహిస్తున్న రాష్ట్రాలు ఏవీ పొరుగు రాష్ట్రాలతో నీటిని పంచుకోవడానికి ఆసక్తి చూపకపోవడం కారణంగానే ఈ జాప్యం జరుగుతోందని నిపుణులు చెబుతున్నారు. నీటి వాటాల్లో తమకే సింహ భాగం కావాలని రాష్ట్రాలు కోరుతుండటం వివాదాలకు దారి తీస్తోంది. నదుల అనుసంధానంపై తమిళనాడు మాదిరిగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణలు ఆసక్తి చూపడం లేదు. ఎందుకంటే.. కృష్ణా నీటి కేటాయింపులు ఇప్పటికీ ఖరారు కాకపోవడమేనని నిపుణులు చెబుతున్నారు. మరోవైపు.. నీటి కేటాయింపులపై ఇరు రాష్ట్రాలు ఇంకా ఒక అంగీకారానికి రాకపోవడంతో కృష్ణా జలాల అంశం ఇంకా సుప్రీంకోర్టులోనే పెండింగ్‌లో ఉందకేంద్రం ప్రతిపాదనకు వ్యతిరేకత.. నదుల అనుసంధానంపై కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రకటనను తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్రంగా ఖండించారు. అలాంటి ప్రతిపాదన చేయడంలో కేంద్ర ప్రభుత్వానికి ఉన్న విశేషాధికారం ఏంటని ప్రశ్నించారు. ఛత్తీస్‌గఢ్ కూడా అదే విషయాన్ని చెబుతోంది. బదిలీ చేయగల మిగులు జలాలు ఉన్నాయని అంగీకరించడానికి బేసిన్ రాష్ట్రాలు సిద్ధంగా లేనంత కాలం ఈ ప్రాజెక్ట్ నాన్–స్టార్టర్ గానే ఉంటుంది. మిగులు ఏ ప్రాతిపదికన నిర్ణయించారో మాకు కూడా తెలియదు. అయితే, ఈ నదుల భౌగోళిక స్వరూపాన్ని మార్చినప్పుడు వృక్షజాలం, జంతుజాలం?కూడా తీవ్రంగా ప్రభావితమవుతాయి. దీని ప్రభావాన్ని అంచనా వేయడం కూడా కష్టమే. అంతేకాదు.. నీరు అనేది చాలా ఎమోషనల్ ఇష్యూ. ఏ రాష్ట్రం మరో రాష్ట్రానికి నీరు ఇవ్వడానికి సిద్ధపడవు. అలాంటిది ఊహించలేం కూడా. ఒకవేళ ప్రభుత్వాలు అలా చేస్తే.. వెంటనే విపక్షాలు వారిని టార్గెట్ చేస్తాయి. అందుకే ఇది నాన్– స్టార్టర్ ప్రాజెక్టు అని ఠక్కర్ వ్యాఖ్యానించారు

# రాజధాని బిల్లుకు మోక్షమేనా

విజయవాడ, ఫిబ్రవరి 3, (న్యూస్ పల్స్)ఆంధ్ర ప్రదేశ్ రాజధాని ఏది? ఈ ప్రశ్నకు ఖచ్చితమైన సమాధానం లేదు. అందుకే,రిజర్వు బ్యాంకు అఫ్ ఇండియా రాష్ట రాజధాని ఏదో తేలేవరకు రాష్ట్రంలో బ్యాంకు కార్యాలయం ఏర్పాటు చేయలేమని తేల్చి చెప్పింది. ఆంధ్రప్రదేశ్‌లో రిజర్వు బ్యాంకు కార్యాలయం ఏర్పాటు చేయాలంటూ అమరావతి అభివృద్ధి సంస్థ చైర్మన్, అఖిల భారత పంచాయతీ పరిషత్ జాతీయ కార్యదర్శి జాస్తి వీరాంజనేయులు గతేడాది అక్టోబరు 12న లేఖ రాశారు. దీనిపై ఆర్‌బీఐ స్పందించింది. రాజధాని విషయం ప్రభుత్వం నిర్ణయించిన తర్వాతే కార్యాలయం ఏర్పాటు చేస్తామని ఆర్‌బీఐ డిప్యూటీ మేనేజర్ ఎంకే సుభాశ్రీ ఓ లేఖలో బదులిచ్చారు. ఇది జరిగి రెండు మూడు రోజులైంది. అదలా ఉంటే, తాజాగా రాజ్య సభలో బీజేపీ రాజ్య సభ సభ్యుడు జీవీఎల్ నరసింహ రావు, అడిగిన ప్రశ్నకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానందరాయ్ సమాధానం ఇచ్చారు. రాజధానిపై నిర్ణయం రాష్ట్రానిదేనని చెప్పిన కేంద్రమమంత్రి మా దగ్గర అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతేనని క్లారిటీ ఇచ్చారు. అయితే, మూడు రాజధానుల బిల్లును వెనక్కి తీసుకున్న విషయం కేంద్రానికి తెలియదని, రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఆ విషయం తెలియ చేయలేదని తెలిపారు. మొదట ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అని మాకు సమాచారం ఇచ్చారు. ఆ తర్వాత 3 రాజధానులని, పాలనా రాజధానిగా విశాఖపట్నం, జ్యుడీషియల్ కేపిటల్‌గా కర్నూలు, లెజిస్లేటివ్ క్యాపిటల్‌గా అమరావతి అని చెప్పారు. మూడు రాజధానుల బిల్లులను వెనక్కి తీసుకున్నట్టు అధికారికంగా తమకు తెలియదని.. తాము కూడా వార్తల ద్వారా తెలుసుకున్నామని..కేంద్ర మంత్రి చెప్పారు. అదలా ఉంటే, కేంద్ర మంత్రి సమాధానంపై స్పందించిన ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి, సాంకేతికంగా అంతే, అమరావతే రాజధాని, కానీ, అంటూ మెలిక పెట్టారు. ప్రభుత్వం మూడు రాజదానులకు కట్టుబడి ఉందని, రాష్ట్ర అభివృద్ధికి వికేంద్రీకరణ అవసరం అని చెప్పు కొచ్చారు. కానీ, రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కూడా పునరాలోచన చేస్తోందని, అయితే, ఆటా ఇటా నేది మాత్రం ఇప్పట్లో తేలదని ప్రభుత్వ వర్గల సమచారం. ఈ నెల రెండవ వారంలో ప్రారంభమయ్యే బడ్జెట్ సమావేశాలలో కొత్త బిల్లు వస్తుందా రాదా అనే విషయంలోనూ క్లారిటీ లేదని అనటున్నారు.

# ప్రైవేటుకు కృష్ణపట్నం థర్మల్.. రంగం సిద్ధం?

నెల్లూరు, ఫిబ్రవరి 2, (న్యూస్ పల్స్)అప్పులు ఉన్న సంస్థలను అమ్మడానికి లేదు. కేంద్ర చట్టాలు అందుకు ఒప్పుకోవు. ఈ విషయం తెలిసినా.. లీజు నెపంతో ప్రైవేటీకరణకు జగన్ నేతృత్వంలోని ఏపీ సర్కార్ తెగించేస్తోంది. తద్వారా మరో మోసానికి తెరలేపుతోంది. మొన్న విశాఖ స్టీల్ ప్లాంట్.. నేడు కృష్ణపట్నం జెన్ కో థర్మల్ ప్రాజెక్టు.. ఏపీ జెన్కో లీజును దొంగదారిలో ప్రైవేటుకు అప్పగించే యత్నం చేస్తోంది. సంస్థ ఉద్యోగులను బయటికి నెట్టేసి, జెన్కో ను చంపేసేందుకు సర్కార్ వ్యూహం రెడీ చేస్తోంది. తండ్రి వైఎస్సార్ హయాంలో ఈ ప్లాంటుకు శ్రీకారం చుడితే.. దాన్ని తనయుడు జగన్ అప్పనంగా ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెడుతున్నారు. దీంతో ఏపీ జెన్కో ఉద్యోగులు ఉద్యమ కార్యాచరణను సిద్ధం చేస్తున్నారు. ప్రభుత్వ విద్యుత్ సంస్థ జెన్కోకు ఒక సొంత ప్లాంట్ ఉండాలనే ఆలోచనకు ఆకారమే కృష్ణపట్నం థర్మల్ పవర్ ప్రాజెక్టు. సంస్థ నష్టాలను సాకు చూపి జెన్కో ఉద్యోగులకు అన్యాయం చేసి, తన సన్నిహిత ప్రైవేట్ సంస్థకు నెల్లూరు శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ ప్లాంట్ ను కట్టబెట్టేందుకు ఇంధన శాఖ వడివడిగా అడుగులు వేస్తోంది. విద్యుత్ ఉత్పత్తికి అవుతున్న ఛార్జీల్లో వ్యత్యాసాన్ని సాకుగా చూపి జెన్కోను చంపేసే ఆలోచనలు సాగుతున్నాయంటున్నారు. అందుకోసం అడుగులు పడుతున్నాయనే అనుమానాలు విద్యుత్ ఇంజనీరింగ్ ఉద్యోగ సంఘాల ఐకాస నేతలు వ్యక్తం చేస్తున్నారు. కృష్ణపట్నం విద్యుత్ కేంద్రాన్ని ప్రైవేటుకు లీజుకు ఇస్తూ ఈ నెల 21న జగన్ రెడ్డి కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అప్పటి నుంచీ ఐకాస ఆధ్వర్యంలో నిరసనలు జరుగుతూనే ఉన్నాయి. ఇంతలోనే లీజుపై ప్రకటన జారీచేసేందుకు కూడా ఇంధన శాఖ సిద్ధం అవుతోంది. నిజానికి కృష్ణపట్నం థర్మల్ విద్యుత్ కేంద్రం నిర్మాణం తొలి నుంచీ వివాదాస్పదంగానే ఉంది. నెల్లూరు జిల్లా నేలటూరులో అప్పటి సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి ఈ ప్లాంటుకు శంకుస్థాపన చేశారు. ప్లాంటు నిర్మాణాన్ని 4 వేల 800 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ప్రారంభించారు. కానీ దాని నిర్మాణ ఖర్చు 8 వేల 200 కోట్లు దాటేసింది. అంచనా వ్యయం రెట్టింపు అవడంపై అప్పట్లో ఆరోపణలు వెల్లువెత్తాయి. అత్యాధునిక సాంకేతిక నైపుణ్యాన్ని వినియోగించి ఆటోమేటిక్ గా విద్యుత్ ఉత్పత్తి చేసే సామర్థ్యం గల మూడో యూనిట్ ఏర్పాటు చేసింది. అందు కోసం 12 వేల కోట్ల రూపాయలు రుణంగా తీసుకుంది. అంటే మొత్తం కృష్ణపట్నం థర్మల్ కేంద్రం కోసం మొత్తం 20 వేల కోట్లు రుణంగా తీసుకుంది. మూడో యూనిట్ ఇంకా కమిషన్ ఆఫ్ ఓపెనింగ్ డేట్ (సీ ఓ డీ)కాలేదు. వచ్చే నెలలో ప్రారంభించేందుకు ఇంధన శాఖ ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇంతలోనే ముందు నిర్మించిన రెండు ప్లాంట్లను ప్రైవేటు వ్యక్తులకు లీజుకు ఇవ్వాలని జగన్ సర్కారు నిర్ణయించింది. థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని స్వాధీనం చేసుకోవాలని జాతీయ సంస్థ ఎన్ టీపీసీని ఇటీవల కేంద్రం కోరింది. ఎక్కువ ఖర్చు కారణంగా దాన్ని తాము తీసుకోలేం అని కేంద్రానికి ఎన్ టీపీసీ తిరస్కరించింది. కృష్ణపట్నం థర్మల్ ప్లాంట్ కోసం 5 వేల కోట్ల రూపాయల దాకా ఆర్ఎఫ్ సీ, పీఎఫ్ సీ వంటి కేంద్ర ఆర్థిక సంస్థల నుంచి రుణం తీసుకోవడం కేపిటల్ వ్యయాల కోసం మరో 3 వేల 500 కోట్ల రూపాయల దాకా అప్పులు చేయడంతో యూనిట్ నిర్వహణ జెన్కోకు భారంగా మారింది. వాస్తవానికి ఈ యూనిట్ల నిర్మాణ వ్యయం రెట్టింపు కావడంపై ఇటీవల కేంద్ర విద్యుత్ సంస్థ (సీఈఏ) సందేహం వ్యక్తం చేసింది. దీనిపై అధ్యయనం కోసం వేసిన కమిటీ కృష్ణపట్నం ప్లాంట్ విలువ 7 వేల 500 కోట్ల నుంచి 8 వేల కోట్ల దాకా ఉంటుందని నివేదిక అందించింది. కృష్ణపట్నం ప్లాంట్ ను అమ్మేసినా దాని కోసం చేసిన అప్పులు పూర్తిగా తీరిపోయే పరిస్థితి లేదని విద్యుత్ రంగ నిపుణులు చెప్తున్నారు. ప్రైవేట్ సంస్థలకు అమ్మాలంటే ముందుగా అప్పులన్నీ తీర్చేయాలని కేంద్ర ఇంధన సంస్థలు ఆదేశిస్తున్నాయని వారు అంటున్నారు. ఈ నేపథ్యంలో ప్లాంట్ అమ్మకం జోలికి వెళ్లకుండా సన్నిహిత ప్రైవేట్ సంస్థకు మొదట రెండు యూనిట్లు, ఫిబ్రవరిలో మూడో యూనిట్ ను లీజుకు ఇచ్చేందుకు ప్రభుత్వం రెడీ అయిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కృష్ణపట్నం విద్యుత్ ప్లాంటును లీజుకు ఇవ్వాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకున్నప్పుడే విద్యుత్ ఉత్పత్తి ఖర్చుని సాకుగా చూపించారు. ఈ ప్లాంట్ లో యూనిట్ ఉత్పత్తి వ్యయం 3 రూపాయల 14 పైసలు కాగా దగ్గరలోని ప్రైవేట్ విద్యుత్ సంస్థలో ఉత్పత్తి వ్యయం 2 రూపాయల 51 పైసలు మాత్రమే అని కేబినెట్ లో చర్చకు వచ్చిందట. కృష్ణపట్నం థర్మల్ విద్యుత్ ప్లాంట్ లో ఒక్కో యూనిట్ ఉత్పత్తికి అయ్యే ఖర్చుతో డిస్కమ్ లకు 63పైసలు నష్టం వస్తుందని కేబినెట్ భేటీలో అనుకున్నారట. కానీ ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలేవీ వెల్లడించక పోవడం గమనార్హం. అయితే.. ప్రభుత్వం పేర్కొన్న ప్రైవేట్ సంస్థ కంటే 10 పైసలు తక్కువకే ఈ సంస్థలో యూనిట్ విద్యుత్ ఉత్పత్తి అవుతున్న సత్యాన్ని ప్రభుత్వం ఉద్దేశం పూర్వకంగానే దాటేసిందనే విమర్శలు వస్తున్నాయి. కృష్ణపట్నం విద్యుత్ కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బందిని రాష్ట్రంలో మిగిలిన జెన్కో విద్యుత్ ఉత్పత్తి సంస్థలలో సర్దుబాటు చేయాలని కేబినెట్ సమావేశంలో నిర్ణయం జరిగింది. అంటే.. కృష్ణపట్నం ప్లాంట్ లోని ఉద్యోగులను రాయలసీమ, విజయవాడలోని థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు పంపుతారన్నమాట. ఆ తర్వాత పెరిగిన ఉద్యోగుల జీత భత్యాలతో ఆయా సంస్థల యాజమాన్య నిర్వహణపై ఆర్థిక భారం పడుతుంది. ఆ తర్వాత బయటి విద్యుత్ కేంద్రంలో.. జెన్కో ప్లాంట్ లలోని ఉత్పత్తి వ్యయంలో తేడాను చూపించి వాటిని కూడా క్రమంగా ప్రైవేటుకు అప్పగించే దుష్టపన్నాగం జరుగుతోందని సిబ్బంది వాపోతున్నారు. చివరిగా జెన్కో ఉనికే లేకుండా చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఉద్యోగ సంఘాలు ఆరోపిస్తున్నారు

# 7 నుంచి అన్నీ బందేనా..?

విజయవాడ, ఫిబ్రవరి 3, (న్యూస్ పల్స్) నిజంగా సమ్మె జిరిగితే ఉద్యోగులు నష్టపోతారా? లేదా ప్రభుత్వానికి ఇబ్బందిగా మారుతుందా? ఉద్యోగ సంఘాలు సమ్మెకు సిద్దమయ్యాయి. ఈ నెల 7వ తేదీ నుంచి బడుల నుంచి పెద్ద ఆసుపత్రుల వరకూ మూతబడనున్నాయి. ఆర్టీసీ తప్పించి దాదాపు అన్ని ప్రభుత్వ శాఖలు సమ్మెలోకి వెళుతున్నాయి. ఇది నిరవధిక బంద్ కాబట్టి ఎప్పుడు సమ్మె విరమణ అనేది చెప్పలేని పరిస్థి?తి. అయితే ఉద్యోగుల డిమాండ్లపై ప్రజలు ఏమనుకుంటున్నారు. వారివి గొంతెమ్మ కోరికలా? న్యాయబద్ధమైన డిమాండ్లా? అన్న చర్చ జరుగుతుంది దాదాపు దశాబ్దాల కాలం నుంచి ఉద్యోగుల సమ్మె జరగలేదు. ఎప్పుడో ఎన్టీఆర్ హాయంలో సమ్మె జరిగింది. అప్పుడు ఒక వైపు వాదన మాత్రమే వినిపించేది. ఇప్పుడు అలా కాదు. సోషల్ మీడియా బలంగా విస్తరించి ఉంది. ఉద్యోగులు నెల జీతం ఎంత? వారి సంపాదనతో పాటు ఎవరు ఏం చేస్తున్నారన్నది క్లియర్ కట్ గా నిమిషాల్లో తెలిసిపోతుంది. హెచ్ఆర్ఏ కోసం పట్టుబడుతున్న ఉద్యోగుల్లో 99 శాతం మందికి సొంత ఇళ్లు ఉన్నాయని, వారికి ఎందుకు హెచ్ఆర్ఏ ఇవ్వాలన్న వాదన సోషల్ మీడియాలో బలంగా విన్పిస్తుంది. ముఖ్యమంత్రి జగన్ అన్నా అని పిలుస్తుండటంతోనే అలుసుగా తీసుకున్నారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. నెలకు డెబ్బయి నుంచి లక్ష రూపాయల జీతం తీసుకుంటున్న ఉద్యోగులు కొత్త పీఆర్సీ ప్రకారం తమ వేతనం పెరగడం లేదని ఆవేదన చెందుతున్నారు. కానీ ప్రభుత్వం మాత్రం ప్లే సిప్పులు చూసుకోమని చెబుతోంది. కానీ తమకు బకాయి ఉన్న ఐదు డీఏలను వేసి పెరిగిందనడమేంటని ఉద్యోగ సంఘాల నేతలు ప్రశ్నిస్తున్నారు. ప్రజలకు ఇవేం తెలియవు. డీఏలు, పీఆర్సీ, హెచ్ఆర్ఏ అంటూ దోచుకుతింటున్నారన్నది మాత్రం అర్థమయింది. సమ్మెకు దిగితే...? సీఎం వాహనం డ్రైవర్ నుంచి ఉన్నతాధికారులకు చెందిన వాహనాలు ఏడో తేదీ నుంచి సమ్మెకు వెళతారు.

అయితే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సమ్మెలో పాల్గొంటే ప్రజల నుంచి ప్రతిఘటన తప్పదు. రోగులకు అందుబాటులో ఉండాల్సిన సమయంలో, కరోనా తీవ్రత ఎక్కువగా ఉన్న తరుణంలో ఈ శాఖ సమ్మెకు దిగితే అభాసుపాలు కాకతప్పదు. ప్రజలే తిరగబడి వారి చేత సమ్మెను విరమింప చేస్తారు. ఇక సమ్మె కాలంలో కూడా జీతం ఇవ్వకూడదని, గతంలో మాదిరి సెలవుగా కూడా ప్రకటించవద్దని సోషల్ మీడియా ద్వారా అనేక మంది ప్రభుత్వానికి సూచనలు చేస్తున్నారు. ఈరోజు జరిగే చర్చలలో పట్టు విడుపులు పోకుండా ఇటు ప్రభుత్వం, అటు ఉద్యోగ సంఘాలు ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు

# అందరూ పారిశ్రామిక వేత్తలకేనా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3, (న్యూస్ పల్స్)త్వరలో ఆంధ్రప్రదేశ్ లో నాలుగు రాజ్యసభ స్థానాలు ఖాళీ అవుతున్నాయి. ఈ పదవుల కోసం వైసీపీలో ఇప్పటి నుంచే అనేక మంది ఆశలు పెట్టుకున్నారు. ఆశావహులు తమ ప్రయత్నాలను ప్రారంభించారు. అయితే ఇప్పటికే జగన్ కొందరి పేర్లను ఖరారు చేశారంటున్నారు. అందులో మాజీ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ ఒకరు. ఈయన విషయంలో పెద్దగా ఎవరికీ అభ్యంతరాలు ఉండవు. తొలి నుంచి ఆయన పార్టీలో ఉండటమే అందుకు కారణం. వచ్చే జూన్ 21వ తేదీ నాటికి నాలుగు రాజ్యసభ స్థానాలు ఖాళీ అవుతున్నాయి. ప్రస్తుత బీజేపీ సభ్యులు సుజనా చౌదరి, టీజీ వెంకటేష్, సురేష్ ప్రభుతో పాటు వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి ఉన్నారు. ఈ నాలుగు పదవులు వైసీపీకే దక్కుతాయి. దీంతో వైసీపీలో పోటీ పెరిగింది. విజయసాయిరెడ్డికి జగన్ మరోసారి రెన్యువల్ చేయనున్నారు. మిగిలిన మూడు పదవులపైనే వైసీ?పీ నేతలు ఆశలు పెట్టుకున్నారు. ఏపీ నుంచి రాజ్యసభ పదవులు నాలుగు ఖాళీ అవుతుండటంతో బీజేపీ నుంచి వత్తిడి పెరుగుతున్నట్లు తెలిసింది. జగన్ కు కొన్ని పేర్లను సిఫార్సు చేసినట్లు చెబుతున్నారు. గతంలో సురేష్ ప్రభు, నిర్మలా సీతారామన్ వంటి వారు రాజ్యసభకు ఎన్నికయ్యారు. పారిశ్రామికవేత్తలు సయితం రాజ్యసభ పదవి కోసం తాడేపల్లి క్యాంప్ కార్యాలయానికి క్యూ కట్టే అవకాశముంది. మొన్న భర్తీ చేసినప్పుడు జగన్ అంబానీకి సన్నిహితుడైన పారిశ్రామికవేత్త పరమళ్ నత్వానీకి ఇచ్చారు. ఆయన వల్ల ఇప్పటి వరకూ రాష్ట్రానికి ఒరిగింది కూడా ఏమీ లేదు. అందుకే పారిశ్రామికవేత్తలకు ఈసారి నో చెప్పే ఛాన్స్ ఉందని అంటున్నారు. అలాగే నెల్లూరు జిల్లాకు చెందిన బీద మస్తాన్ రావు పేరు వినపడుతుంది. అయితే ఇప్పటికే నెల్లూరు జిల్లాలో రాజ్యసభ సభ్యులు ఎక్కువగా ఉన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, విజయసాయిరెడ్డి నెల్లూరు జిల్లాకు చెందిన వారే. అదే జిల్లాలో ఉన్న సీనియర్ నేత మేకపాటి రాజమోహన్ రెడ్డికి కాదని బీద మస్తాన్ రావుకు రాజ్యసభ స్థానం ఇస్తే పార్టీలో అసంతృప్తి తలెత్తే అవకాశముంది. బీసీ కోటాలో ఇప్పటికే రాజ్యసభ పదవులు కొందరికి దక్కిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు.

# అచ్చెన్నా... ఎందుకిలా



విజయవాడ, ఫిబ్రవరి 3, (న్యూస్ పల్స్)తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు గత కొద్ది కాలంగా సైలెంట్ గా ఉన్నారు. ఎలాంటి దూకుడు ప్రదర్శించడం లేదు. ఆయనను చంద్రబాబు పక్కన పెట్టినట్లే కన్పిస్తున్నా పూర్తిగా కాదన్నది పార్టీ నేతలు చెబుతున్నారు. అచ్చెన్నాయుడు అసలు పార్టీ అధ్యక్షుడా? కాదా? అన్నది కూడా చర్చనీయాంశంగా మారింది. అచ్చెన్నాయుడుకు ఫోన్ చేయాలన్నా టీడీపీ నేతలు భయపడిపోతున్నారు. ఆయనకు ఫోన్ చేస్తే తమ భవిష?యత్ ఇబ్బందుల్లో పడుతుందన్న ఆందోళన వ్యక్తమవుతుంది. అచ్చెన్నాయుడు ఈఎస్ఐ కుంభకోణంలో అరెస్ట్ అయ్యారు. ఏపీ సీఐడీ పోలీసులు ఆయనపై అక్రమంగా కేసులు పెట్టి వేధించారంటూ ఆయనపై పార్టీలో కొంత సానుభూతి ఏర్పడింది. దీంతో చంద్రబాబు కూడా అదే జిల్లాకు చెందిన కళా వెంకట్రావును పక్కన పెట్టి అచ్చెన్నాయుడును రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంపిక చేశారు. అప్పటి నుంచి ఆయన కొంత దూకుడుతో ఉన్నారు. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించిన వారిపై అచ్చెన్నాయుడి చేత చంద్రబాబు వేటు వేయించారు కూడా. ఆ వ్యాఖ్యలతోనే..... ఇక తిరుపతి పార్లమెంటు ఉప ఎన్నికల సందర్భంగా అచ్చెన్నాయుడు పార్టీ లేదు.. బొక్కా లేదు అని చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అప్పటి నుంచే అచ్చెన్నాయుడుకు పార్టీలో ఇబ్బందిగా మారింది. ఆ సాకుతో ఆయనను తొలగించలేరు. అలాగని పూర్తిగా ఆయునపైనే పార్టీ బాధ్యతలను అప్పజెప్పలేరు. రాష్ట్ర పార్టీ అధ్యక్షుడిగా ఆయన జిల్లాలను ఇప్పటి వరకూ పర్యటించింది లేదు. ముఖ్యమైన సమావేశాలకు ఆహ్వానం ఉన్నా ఆయననను చంద్రబాబు పెద్దగా పట్టించుకోవడం లేదని పార్టీ నేతలే అంగీకరిస్తున్నారు. ముఖ్యమైన సంఘటనల్లోనూ అచ్చెన్నాయుడు భాగస్వామ్యం లేకుండానే చంద్రబాబు పని కానిచ్చేస్తున్నారట. గుడివాడ క్యాసినో నిజ నిర్ధారణ కమిటీ, ఇన్ ఛార్జిల నియామకం విషయంలో అచ్చెన్న పాత్ర లేకుండా చేశారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. అసలు అచ్చెన్నాయుడుకు ఫోన్ చేసి మాట్లాడాలన్నా నేతలు జంకుతున్నారట. అచ్చెన్నతో మాట్లాడితే ప్రయారిటీ ఉండదని నేతలు భయపడిపోతున్నారు. అచ్చెన్నాయుడు సయితం ఏదో ఉన్నానన్నట్లుగా ప్రకటనలు చేస్తూ ఉత్సవ విగ్రహంలా మారిపోయారు. జగన్ కు లేఖలు రాసుకుంటూ కాలాన్ని గడిపేస్తున్నారు.

# జగన్ సరెండరేనా

విజయవాడ, ఫిబ్రవరి 3, (న్యూస్ పల్స్)పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో, ప్రభుత్వాన్ని ఎండగట్టేందుకు ప్రతిపక్ష పార్టీలు అన్నీ సిద్దమై పోయాయి. కత్తులు నూరుతున్నాయి. ముఖ్యంగా రాష్ట్రలలో అధికారంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడేందుకు సిద్దమవుతున్నాయి. పొరుగు రాష్ట్రం తెలంగాణలో అధికారంలో ఉన్న టీఆర్ఎస్ అయితే, ఏకంగా దేవన్’ నుంచే కేంద్రంపై యుద్దాన్ని ప్రకటించింది. రాష్ట్రపతి ప్రసంగాన్ని బహిష్కరించింది. ఇతర ప్రతిపక్ష పార్టీలు కూడా, కేంద్ర ప్రభుత్వ విధానాలపై దండయాత్రకు సిద్దమవుతున్నాయి. కానీ, అందుకు వైసీపీ మాత్రం మినహాయింపుగా కనిస్తోంది. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం, మొదటి నుంచి కేంద్ర ప్రభుత్వం అడుగులకు మడుగులొత్తుతోందని విపక్షాలు ఆరోపిస్తూనే ఉన్నాయి. అందుకు తగ్గట్టుగానే వైసీపే ఎంపీలు, పార్లమెంట్ లోపల వెలుపల కూడా బీజేపీకి ‘బీ’ టీమ్ అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఏ ప్రతిపాదన తెచ్చినా, ‘అంతేగా ..అంతేగా’ అంటూ వంత పాడుతున్నారు. వైసీపీ ఎంపీల తీరు చూస్తే మంచీ చెడు గురించి ఆలోచించడం, అనేదే మరిచి పోయారని పిస్తోంది. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో, ప్రతిపక్ష పార్టీలు అన్నీకుడా, పెగాసస్ స్పైవేర్‌పై చర్చకు పట్టుబట్టాలని ఓకే నిర్ణయానికి వచ్చాయి. అయితే, వైసీపీ మాత్రం, అందులో ఏముంది? రాజకీయ నాయకుల రహస్యాలను, ప్రభుత్వం తెలుసుకుంటే తప్పేంటి? అంటూ, వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి విపక్షాలనే తప్పు పడుతున్నారు. అంతే, పెగాసస్ వంటి సామాన్య ప్రజలకు సంబంధం లేని అంశంపై చర్చ అనవసరని కూడా విజయసాయి తేల్చి చెప్పారు. అలాగే, విపక్షాలు నిరసన్ పేరుతొ, సభాకార్యక్రమాలను స్థంబింప చేస్తే, ప్రతిపక్షాల పై కఠిన చర్యలు తీసుకోవాలని, వైసీపీ ఎంపీ ప్రభుత్వనికి ఉచిత సలహా కూడా ఇచ్చారు. నిజానికి, పార్లమెంట్ ఉభయ సభల్లో వైసీపీ ఎంపీలు రాష్ట్ర ప్రయోజనాల కంటే, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని అక్రమ ఆస్తుల కేసుల్ నుంచి రక్షించేందుకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని అంటారు. అంతే కాకుండా,వైసీపీ ఎంపీలు అనిసరిస్తున్న జీ ..జుహూర్ దోరణి వలన ముఖ్యమంత్రికి మేలు జరుగుతుందో లేదో కానీ, రాష్ట్రానికి మాత్రం తీరని అన్యాయం జరుగుతోందని విపక్షాలు ఆరోపిస్తున్నాయి.

## పదునెక్కిన అన్నమయ్య జిల్లా వివాదం

కడప, ఫిబ్రవరి 3, (న్యూస్ పల్స్)ఏ ప్రతిఫలాన్ని ఆశించి ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి జిల్లాల విభజనను తెర మీదకు తెచ్చారో కానీ.. ఇప్పుడు ఆ ప్రతిపాదన ఆయనకు ఊపిరి ఆడనివ్వకుండా చేస్తోంది. ఆంధ్రప్రదేశ్ లో ప్రస్తుతం ఉన్న 13 జిల్లాలను 26 జిల్లాలుగా విభజిస్తూ కొద్ది రోజుల క్రితమే జగన్ సర్కార్ నోటిఫికేషన్ జారీ చేసింది. కొత్త జిల్లాల ఏర్పాటుపై ప్రజలు, ప్రజా సంఘాలు ప్రజాభిప్రాయం చెప్పాలని కోరింది. అభిప్రాయాలు, అభ్యంతరాలు చెప్పేందుకు ఫిబ్రవరి 26 వరకూ గడువు కూడా ఇచ్చింది. జిల్లాల పునర్విభజనను కొందరు వ్యతిరేకిస్తే.. మరి కొందరు మిశ్రమంగా స్పందిస్తుండడం గమనార్హం. ఈ క్రమంలో కడప జిల్లాలో రెండు జిల్లాల పేర్లపై రచ్చ జరుగుతోంది. రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గాన్ని కొత్త జిల్లాగా ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. రాజంపేట జిల్లాకు రాజంపేటనే జిల్లా కేంద్రంగా పేర్కొంది ప్రభుత్వ నోటిపికేషన్. అయితే.. జిల్లా పేరును రాజంపేట అని కాకుండా అన్నమయ్య పేరుతో జిల్లా ఏర్పాటు చేయాలనే డిమాండ్ రోజు రోజుకూ పెరిగిపోతోంది. ప్రభుత్వం ప్రతిపాదించిన రాజంపేట జిల్లాకు బదులుగా అన్నమయ్య జిల్లా అని పేరు పెట్టాలని పలు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు ఆందోళనలు, నిరసనలు వ్యక్తం చేస్తున్నాయి. కడప నుంచి విభజించే జిల్లాకు పద కవితా పితామహుడు అన్నమయ్య పేరు పెట్టాలంటూ గడచిన ఐదు రోజులుగా నిరసనలు కొనసాగుతున్నాయి. ఈ నిరసనలను అణచివేసేందుకు జగన్ రెడ్డి సర్కార్ దమననీతికి పాల్పడుతోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# తిరుమల కొండల్లో కనిపించని అకేషియా చెట్లు

తిరుమల, ఫిబ్రవరి 3, (న్యూస్ పల్స్)కలియుగ దైవం.. అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు కొలువైన శేషాచలం కొండలు భక్తులకు ముందుగా కళ్లల్లో మెదిలేది.. పచ్చని చెట్లతో ఆహ్లాదకరమైన ప్రకృతి సౌందర్యం.. అయితే ఈ అటవీ ప్రాంతంలో ఉన్న ఓ వృక్షజాతి జీవ వైవిధ్యాన్ని దెబ్బతీస్తోంది. దీంతో అటు పర్యావరణానికి ఇబ్బందులు కలగడంతో పాటు జీవజాతులకు తీవ్రమైన ఆహార కొరతకు కారణమవుతోంది. జీవవైవిధ్యాన్ని దెబ్బతీస్తోన్న అకేషియా చెట్లను పూర్తిగా తొలగించేందుకు టీటీడీ(ఐఇ) సిద్ధమవుతోంది. దాదాపు 2 వేల ఎకరాల్లో ఉన్న అకేషియా చెట్లను దశలవారీగా తొలగించి దేశీయ ఔషధ మొక్కలను నాటేలా ప్రణాళికలను రెడీ చేస్తోంది.తిరుమల శేషాచల అడవుల్లో వివిధ రకాల జాతుల చెట్లు, వాటిలో తిరుమల క్షేత్రం చుట్టూ ఉన్న మొక్కలన్నీ అకేషియానే. పచ్చదనాన్ని వేగంగా పెంచడానికి ఈ అకేషియా చెట్లు ఎంతగానో ఉపయోగపడతాయని 1980నుంచి దాదాపు 800 హెక్టార్లలో ఈ చెట్లను నాటారు. ఆస్ట్రేలియా తుమ్మచెట్టుగా పిలిచే ఈ ఆకేషియా చెట్లు కేవలం పది నుంచి పదిహేను ఏళ్లలోపే తిరుమలగిరులను పచ్చగా మార్చేశాయి. అయితే ఈ చెట్ల ద్వారా జీవవైవిధ్యం దెబ్బతింటుందంతో పాటు చెట్ల కింద భూసాంద్రత నాశనమవుతోందని టీటీడీ దృష్టికి తీసుకువచ్చిన స్టేట్ బయోడైవర్సిటీ బోర్డు.. అలాగే 4.5 శాతానికి పీహెచ్ చేరుకుని భూమిలో ఆమ్లాల శాతం అధికమవుతోందని హెచ్చరించింది.అకేషియా చెట్ల వలన నష్టం ఏమిటంటే?.. ఫాబేసి కుటుంబంలోని అకేషియా ప్రజాతికి చెందిన ఈ చెట్లు ఏపుగా పచ్చగా పెరుగుతాయి. వీటి కింద ఎటువంటి గడ్డిమొక్కలు, ఇతర మొక్కలు పెరగలేవు. ఎందుకంటే ఇవి తైలం చెట్ల తరహాలో చెట్ల కింద భూసాంద్రతను దెబ్బతీస్తుంది. అంతేకాకా పీహెచ్ 4.5 శాతానికి చేరుకుని ఆమ్లాల శాతం ఎక్కువ ఉంటోంది. దీంతో ఈ విషయాన్ని పరిశీలించిన స్టేట్ బయోడైవర్సిటీ బోర్డు టీటీడీకి నివేదిక ఇవ్వడంతో కొంత కాలం కిందట చెట్లను తొలగించే కార్యక్రమాన్ని టీటీడీ చేపట్టింది. మొదటి దశలో 600 ఎకరాల్లో అకేషియా చెట్లను తొలగించింది. మిగిలిన 200 హెక్టార్లలో రానున్న పది సంవత్సరాల్లో తొలగించేందుకు చర్యలు చేపట్టింది. ఈ విషయంపై 2021 జూలై నుంచే టీటీడీ అటవీ శాఖ ఓ కార్యాచరణ రూపొందించి.. అమలు చేసింది. అకేషియా చెట్లు పెరిగే ప్రాంతంలో గడ్డిమొక్కలు పెరగక పోవడంతో.. జింకలు, ఇతర శాఖాహార జంతువులకు ఆహారం ఇబ్బందిగా మారుతోంది. దీంతో ఆహారం కోసం తరచూ తిరుమలలో జింకలు జనావాసాల ప్రాంతాల్లోకి వస్తున్నాయి. ఈ జింకలను అనుసరిస్తూ చిరుతలు జనావాస ప్రాంతాల్లోకి వస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శేషాచలం అటవీ ప్రాంతంలో అకేషియా చెట్లను తొలగించిన ప్రాంతంలో ఔషధ మొక్కల పెంచడానికి ప్రణాళికలను రెడీ చేసింది. ఇప్పటికే పాపవినాశనం వెళ్లే ప్రాంతంలో శ్రీగంధం చెట్లను టీటీడీ పెంచుతోంది. దీంతో పాటుగా శిలాతోరణం సమీపంలో, పాపవినాశనం రోడ్డులో శ్రీ వేంకటేశ్వర పవిత్ర ఉద్యానాలను ఏర్పాటు చేసింది. వీటి ద్వారా స్వామివారికి అవసరమైన పూలు, పత్రాలు, ఇతర ఉత్పత్తులను తిరుమలలోనే పండించనున్నారు. అంతేకాదు పండ్ల చెట్లను కూడా పెంచనున్నారు. ఇలా రకరకాల మొక్కలను పెంచడం ద్వారా జీవ వైవిధ్యంతో పాటు జంతువులకు అవసరమైన గడ్డి, పండ్లు అందుబాటులో తీసుకొచ్చి.. జంతువుల ఆహారపు కొరతను తీర్చడానికి టీటీడీ ప్రణాళికలను రెడీ చేసింది.

# పట్టాలెక్కనున్న కొత్త రైళ్లు



హైదరాబాద్, ఫిబ్రవరి 3, (న్యూస్ పల్స్) రాష్ట్రంలో రైల్వేకు నిధులు కేటాయింపులు చేశారు. బడ్జెట్? అనంతరం రైల్వే పింక్? బుక్?ను గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి పలు కేటాయింపులున్నాయి. పలు ప్రాంతాల్లో మూడో లైన్?కు ఈసారి భారీగా నిధులు పెట్టారు. అంతేకాకుండా కొన్ని కొత్త లైన్లకు కూడా ఈసారి బడ్జెట్?లో నిధులిచ్చారు. అయితే టీఆర్?ఎస్? ఎంపీలు చేసిన విజ్ఞప్తులకు పెద్దగా కేటాయింపులు చేయలేదు.పెద్దపల్లి, కరీంనగర్?, నిజామాబాద్? మధ్య 177.49 కిలోమీటర్ల కొత్త రైల్వే లైన్?ను ప్రతిపాదించిన కేంద్రం.. మొత్తం రూ. 1020 కోట్లు వెచ్చించనున్నట్లు చెప్పింది. కానీ ఈ సారి కేటాయింపుల్లో మాత్రం రూ. వెయ్యి మాత్రమే ఇచ్చారు. ఇక మునీరాబాద్, మహబూబ్?నగర్? మధ్య 1400 కోట్లతో ప్రతిపాదించగా, ఈ బడ్జెట్?లో రూ. 289 కోట్లు కేటాయించారు. మొత్తం 246 కిలోమీటర్ల కొత్త రైల్వేలైన్?ను చేపట్టనున్నారు. ఇక మాచర్ల, నల్గొండ మధ్య కొత్త లైన్? ప్రతిపాదించినప్పటికీ కేవలం రూ. వెయ్యి మాత్రమే ఇచ్చారు. మనోహరాబాద్?, కొత్తపల్లి మార్గంలోని కొత్త లైన్?కు రూ. 100 కోట్లు కేటాయించారు. భద్రాచలం రోడ్?, సత్తుపల్లి మధ్య 56.25 కిలోమీటర్ల రోడ్డుకు రూ. 162.51 కోట్లు బడ్జెట్?లో పెట్టారు. ఇక మణుగూరు, రామగుండం, కొండపల్లి, కొత్తగూడెం మధ్య కొత్త లైన్? ప్రతిపాదించినా.. కేవలం రూ. వెయ్యికే పరిమితం చేశారు.రాష్ట్రంలోని పలు రూట్లలో మూడో లైన్? ఏర్పాటుకు ఈసారి నిధులిచ్చారు. ప్రధానంగా కాజీపేట, విజయవాడ మధ్య మూడో లైన్?కు రూ. 250 కోట్లు కేటాయించారు. అయితే రాఘవపురం, మందమర్రి నడుమ మూడో లైన్? ప్రతిపాదన ఉన్నప్పటికీ నిధులివ్వలేదు. అదే విధంగా కాజీపేట, భద్రాలచం మధ్య 201.40 కిలోమీటర్ల మూడో లైన్?కు రూ. 348 కోట్లు, సికింద్రాబాద్?, మహబూబ్?నగర్? మధ్య 85.24 కిలోమీటర్ల డంబ్లింగ్?కు రూ. 50 కోట్లు కేటాయించారు. కాగా చర్లపల్లి స్టేషన్? దగ్గర శాటిలైట్? టెర్మినల్? కోసం రూ. 69 కోట్లు కేటాయించారుపలు ప్రాంతాల్లో ఆర్వోబీలు, ఆర్?యూబీల నిర్మాణానికి ఈసారి నిధులు ఇచ్చారు. ఘన్?పూర్?, నష్కల్? రోడ్? క్రాసింగ్? నెంబర్? 49 దగ్గర ఆర్వోబీకి రూ. 2 కోట్లు, సఫాయిగూడ ఆర్?యూబీ కి రూ. 1 లక్ష, డోన్, మార్కాపురం రోడ్? క్రాసింగ్? నెంబర్? 166 దగ్గర ఆర్?ఓబీకి రూ. 10లక్షలు ఇచ్చారు. సికింద్రాబాద్, కాజీపేట 15వ క్రాసింగ్? దగ్గర ఆర్?ఓబీ కోసం రూ. 25 కోట్లు కేటాయించారు. ఖమ్మం, పందిళ్లపల్లి క్రాసింగ్? నుంబర్? 106 దగ్గర ఆర్?ఓబీకి రూ. 4 కోట్లు, దేవరకద్ర, కౌకుంట్ల ఆర్?ఓబీకి రూ. 1 కోటి, అమ్మగూడ, మౌలాలీ ఆర్?యూబీకి రూ. 10 లక్షలు, చీర్లపల్లి?ఘట్?కేసరి ఆర్?ఓబీకి రూ. 10 లక్షలు, రాయగిరి, వంగపల్లి ఆర్?ఓబీ కోసం రూ. 1లక్ష కేటాయించారు.విధంగా రవీంద్రఖని, మంచిర్యాల మధ్య ఆర్?ఓబీకి రూ. 10 లక్షలు, సిర్పూర్? టౌన్??వేంపల్లి టూ లైన్? ఆర్?ఓబీ కోసం రూ. 5 కోట్లు, లాలాగూడ ఆర్?యూబీకి రూ. 1 లక్ష ఇచ్చారు. సికింద్రాబాద్, కాజీపేట మధ్య క్రాసింగ్? నెంబర్? 54 దగ్గర ఆర్?ఓబీ కోసం రూ. 10 లక్షలు, కాజీపేట ?విజయవాడ రూట్?లో క్రాసింగ్? నెంబర్? 67 దగ్గర రూ. 1 లక్ష, కాజీపేట, విజయవాడ క్రాసింగ్? నెంబర్? 80 దగ్గర ఆర్?ఓబీ కోసం రూ. 10 లక్షలు, కాజీపేట, విజయవాడ క్రాసింగ్? నెంబర్? 64 దగ్గర ఆర్?ఓబీ కోసం రూ. 10 లక్షలు, ఇదే రూట్?లో క్రాసింగ్.

## ఉద్యోగ, ఉపాధ్యాయ నేతలు ఆరెస్టు

నందిగామ చలో విజయవాడ కార్యక్రమానికి వెళ్తున్న ఉద్యోగ ఉపాధ్యాయుల ను పోలీసులు అరెస్టు చేసి కంచికచర్ల పోలీస్ స్టేషన్ కు తరలించారు. జగన్ ప్రభుత్వం హిట్లర్ ప్రభుత్వాన్ని తలపిస్తుంది అని ఉద్యోగ సంఘాల నేతలు ఆరోపించారు. రివర్స్ పిఆర్సిని రద్దుచేసి, మెరుగైన ఫిట్మెంట్ ప్రకటించాలి. పెండింగ్ డిఏ లను మంజూరు చేసి పాత జీతాలనే ఇవ్వాలి. మాకు ఇవ్వవలసిన డిఏలను ఇచ్చి జీతాలు పెంచామనడం దారుణం. ఉద్యోగ, ఉపాధ్యాయులు ఉద్యమాలు చేస్తున్నా ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా మొండిగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు పే రివిజన్లో తమకు జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ పది రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేస్తున్నా, ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా మొండిగా వ్యవహరించడం దారుణం. ఒక పక్క ఉద్యోగులతో చర్చించి సమస్యలను పరిష్కరిస్తామని పేర్కొంటూనే మరోపక్క ఉద్యోగ, ఉపాధ్యాయు లను బెదిరించే చర్యలకు పూనుకోవడం దుర్మార్గం. ఉద్యోగుల జీతాలు తగ్గించి పిఆర్సి అమలు ద్వారా ప్రభుత్వంపై పది వేలకోట్ల రూపాయల అదనపు భారం పడుతున్నదని తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. మెమోల ద్వారా బెదిరింపుల ద్వారా ఉద్యమాలు భయపడవనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించకపోవడం విడ్డూరంగా ఉంది. ఇప్పటికైనా రాష్ట్రం ప్రభుత్వం భేషజాలకు పోకుండా ఉద్యోగ, ఉపాధ్యాయుల న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరించాలి. లేనిపక్షంలో తమ ఉద్యమం మరింత ఉధతం అవుతుందని, అందుకు ప్రభుత్వమే తగు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని అన్నారు.

## శ్రీ వేంకటేశ్వరుని ఉచిత దర్శనం



తిరుమల ఫిబ్రవరి 3 ;సీనియర్ సిటిజన్‌ల కోసం శ్రీ తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వరస్వామి ఉచిత దర్శనం కోసం రెండు స్లాట్లు కేటాయించారు. ఒకటి ఉదయం 10 గంటలకు, మరొకటి మధ్యాహ్నం 3 గంటలకు. మీరు ఫోటో ఐడి తో వయస్సు రుజువును సమర్పించాలి. ఎస్ 1 కౌంటర్ లోదాఖలు చేయాలి. వంతెన కింద గ్యాలరీ నుండి ఆలయం కుడి వైపు గోడకు రోడ్డు దాటుతుంది. ఏ మెట్లు ఎక్కాల్సిన అవసరం లేదు. మంచి సీటింగ్ ఏర్పాటు అందుబాటులో ఉంది. మీరు లోపల కూర్చున్నప్పుడు వేడి సాంబార్ అన్నం, పెరుగు అన్నం, వేడి పాలు అందించబడుతుంది. ప్రతిదీ ఉచితం. ఉచితంగా రెండు లడ్డూలు, మరిన్ని లడ్డూల కోసం మీరు రూ. 25/- ప్రతి లడ్డూకి చెల్లించాల్సి వుంటుంది. టెంపుల్ ఎగ్జిట్ గేట్ వద్ద ఉన్న కార్ పార్కింగ్ ప్రాంతం నుండి, కౌంటర్ కౌంటర్ వద్ద డ్రాప్ చేయడానికి బ్యాటరీ కారు అందుబాటులో ఉంది. దర్శనం సమయంలో అన్ని ఇతర క్యూలు నిలిపివేయబడతాయి, ఎటువంటి ఒత్తిడి లేదా ఒత్తిడి లేకుండా కేవలం సీనియర్ సిటిజన్ దర్శనం మాత్రమే అనుమతించబడుతుంది. భగవంతుని దర్శనం తర్వాత 30 నిమిషాల్లోపు దర్శనం నుండి బయటకు రావచ్చు. హెల్ప్ డెస్క్ తిరుమల 08772277777 ని సంప్రదించాలి.

## లంబసింగిలో కలెక్టర్ పర్యటన

చింతపల్లి ఫిబ్రవరి 3 ఆంధ్ర కాశ్మీర్ గా పేరుపొందిన లంబసింగి చెరువుల వేనం కొండపైకి ముగ్గురు ఐఏఎస్ అధికారులు ఒకేసారి కొండ పైకి ఎక్కి గిరిజనులతో మమేకమై చెరువులవెణం గ్రామానికి లక్షలాది రూపాయల విలువైన వరాల జల్లు కురిపించారు. జిల్లా కలెక్టర్ మల్లికార్జునరావు పాడేరు ఐ.టి.డి.ఎ ప్రాజెక్టు అధికారి రోనాంకి గోపాలకృష్ణ సబ్ కలెక్టర్ తదితరులు గురువారం తెల్లవారుజామున లంబసింగ్ సమీపంలోని చెరువులవేనం వ్యూ పాయింట్ వర కు పర్యటించారుఈ సందర్భంగా వ్యూ పాయింట్ లో అభివృద్ధి చేయటానికి 80 లక్షల రూపాయలతో తారురోడ్డు నిర్మాణానికి మంజూరు చేశారు. మరొక నాలుగు లక్షల రూపాయలతో పాఠశాల భవనం మరొక కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు చెరువుల వేనం గ్రామం వద్ద ప్రజలతో మాట్లాడుతూ చెప్పారు. చెరువు వైనం వ్యూ పాయింట్ వద్ద విలేకరులతో మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తామని ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించి ప్రాంతంలోని రిసార్ట్లో నిర్వహణ చెక్ పోస్ట్ వద్ద నుండి టోల్గేట్ వసూలు చేయడం వంటి అంశాలను రెగ్యులర్ చేస్తామని కలెక్టర్ చెప్పారు ఈ సందర్భంగా కలెక్టర్ ప్రాజెక్టు అధికారి సబ్ కలెక్టర్లు పాయింట్ వద్ద మాట్లాడుతూ వారు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా టూరిస్టులు వస్తున్నారు అని కలెక్టర్ తెలిపారు

# ఉద్యోగులతో తాడోపేడో తేల్చుకోవడం సాధ్యమా ?

అమరావతి,ఫిబ్రవరి3(ఆర్ఎన్ఎ): మొన్నటి వరకు అమరావతి రైతుల సమస్యలు..వారి ఆందోళనలు.. తరవాత అంతకుమించి అన్న రీతిలో ఇప్పుడు ఉద్యోగుల ఆందోళనలు ఎపిని కుదిపేస్తున్నాయి. దీనికంతటి కీ టిడిపికారణమని వైసిపి తప్పించుకోవడంఅలవాటుచేసుకుంది. టిడిపి రెచ్చగొడితేనే ఆందోళన చేస్తున్నారని అమరావతి రైతులను నిందించారు. ఇప్పుడు ఉద్యోగుల విషయంలోనూ అదే చేస్తున్నారు. అలాగని వారు ఊరు ఊరుకోవడం లేదు. ఆందోళన చేసి..బలప్రదర్శనచేసి ఏం చేస్తారని ఎదురుదాడి చేస్తున్నారు. నిజానికి ప్రభుత్వ ఉద్యోగులపై ప్రజల్లో వ్యతిరేకత ఉంటుంది. వివిధ పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చేవారిని ఉద్యోగులు వేధించడం పరిపాటే. ఈ కారణంగా వారిపై ప్రజల్లో సదభిప్రాయం ఉండదు. అంతమాత్రాన వారికి వ్యతిరేకంగా ప్రజలను రెచ్చగొట్టవచ్చు అనుకుంటే పొరపాటే కాగలదు. వారు కూడా ప్రజల్లో భాగమే అని అంటూనే వారి సమస్యలపై సమగ్రచర్చకు అవకాశం ఇవ్వండ లేదు. ఉద్యోగులతో పెట్టుకున్న ప్రభుత్వాలు ఆ తర్వాత తగిన మూల్యం చెల్లించుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. 1983లో ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగులతో ఘర్షణ వాతావరణం ఏర్పడింది. సచివాలయ ఉద్యోగులు ఉదయం 10 గంటల 30 నిమిషాలకు పంచ్ కొట్టాలన్న నిబంధనను అప్పట్లో ఎన్టీఆర్ ప్రవేశపెట్టారు. క్రమశిక్షణను కఠినంగా పాటింపజేయడం దగ్గరనుంచి వయోపరిమితిని 55 ఏళ్లకు తగ్గించడం దాకా వివిధ చర్యల వల్ల ఉద్యోగులు ఆగ్రహించారు. ఒక సందర్భంలో ముఖ్యమంత్రి ఎన్టీఆర్ పైనే దాడి చేసినంత పనిచేశారు. ముఖ్యమంత్రి కార్యాలయాన్ని ధ్వంసం చేశారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆకస్మిక తనిఖీల పేరిట ఉద్యోగులలో భయాందోళనలు కలిగించారు. తనిఖీల సమయంలో కొంతమంది ఉద్యోగులను అక్కడికక్కడే సస్పెండ్ చేసేవారు. దీంతో ఉద్యోగుల్లో చంద్రబాబు పై కసి ఏర్పడింది. 2004లో జరిగిన ఎన్నికల్లో ఉద్యోగులు ప్రతీకారం తీర్చుకున్నారు. ఈ చేదు అనుభవాన్ని దృష్టిలో ఉంచుకునే 2014లో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు, ఉద్యోగులను మంచి చేసుకోవడం కోసం అవసరానికి మించి మెతకవైఖరి ప్రదర్శించారు. అయినా 2019 ఎన్నికల్లో ఉద్యోగుల్లో అత్యధికులు ఆయనకు వ్యతిరేకంగా పనిచేశారు. అయితే ఇందుకు జగగన్ పూర్తి భిన్నం ఆయన కటువుగా ఉండడానికి,ఫ్యూడలిస్టుగా ఉండడానికి ఇష్టపడతారు. ధిక్కార స్వరాన్ని జగన్ సహించరు. అందుకే ఉద్యోగుల విషయంలో కొంత కఠినంగా ఉండాల్సిందేనని జగన్‌రెడ్డి భావిస్తున్నట్టు ఉన్నారు. ఉద్యోగులకు ఎంత చేసినా సంతృప్తి చెందరని గతానుభవాలను దృష్టిలో పెట్టుకుని తగ్గాల్సిన అవసరం లేదని ప్రభుత్వం పట్టుదలగా ఉన్నట్టు అనిపిస్తోంది. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వివిధ వర్గాలను భయపెట్టి పాలించ డానికి అలవాటుపడిన జగన్‌రెడ్డి ఉద్యోగుల విషయంలో కూడా అదే ఆలోచన చేస్తున్నట్టున్నారు.

### తెగగేదాకా లాగడం మంచి పద్ధతి అవ్వతుందా

### ప్రతిష్టంభనకు ఇరు వర్గాలు బాధ్యులే

ఉభయ పక్షాల మధ్య పంతాలు, పట్టింపులు పెరిగిపోవడంతో సమ్మె అనివార్యం అయ్యింది. ఆర్టీసీ కార్మికులు కూడా ప్రభుత్వ ఉద్యోగులతో చేతులు కలిపారు. థర్మల్ విద్యుత్ కేంద్రాలను ప్రైవేటుపరం చేయాలన్న ప్రభుత్వ ఆలోచనకు వ్యతిరేకంగా విద్యుత్ ఉద్యోగులు కూడా సమ్మెకు సమాయత్త మవుతున్నారు. దీన్నిబట్టి సమ్మె ఉధృతంగానే ఉంటుందని అర్థం అవుతోంది. మంత్రులు, సలహాదారులు కూడా కొంచెం బెదిరింపు ధోరణినే అవలంబిస్తు న్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకోకుండా ఉద్యోగులు మొండిగా వ్యవహరించడం ఏమిటని ప్రభుత్వం మండిపడుతోంది. నిజానికి మధ్యంతర భృతి కంటే ఎక్కువగా ఫిట్‌మెంట్ ఉండాలని ఉద్యోగులు కోరుకుంటారు. ప్రస్తుతం మాత్రం ఉద్యోగులు అది కూడా కోరుకోవడం లేదు. ఇప్పటిదాకా ఇస్తున్న 27 శాతం భృతినే ఫిట్‌మెంట్‌గా నిర్ణయించాలని కోరుతున్నారు. కొత్త పీఆర్సీ ప్రకారమే జీతాలు, పెన్షన్లు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించుకున్నందున సమ్మె అనివార్యంగా మారింది. 27 శాతం మధ్యంతర భృతిని ఇప్పటికే చెల్లిస్తున్న ప్రభుత్వం, దాన్ని ఫిట్‌మెంట్‌గా నిర్ణయిస్తే అదనపు భారం పడదు. పెండింగ్‌లో ఉన్న డీఏలు ఇవాళ కాకపోయినా రేపయినా చెల్లించాల్సిందే. అయినా ప్రభుత్వం 27 శాతాన్ని 23 శాతానికి కుదించడం అనే మెలిక పెట్టడం ద్వారా ఉద్యోగులు సమ్మెకు దిగేలా రెచ్చగొడుతోందన్న విమర్శలు ఉన్నాయి. మొత్తంగా ఇప్పుడు చలో విజయవాడను అడ్డుకున్నా వారు కదిలి వచ్చారు. ఈ సమ్మె ఎందాక వెళుతుందన్నదే ఇప్పుడు చర్చ. ఉద్యోగులు కూడా తెగేదాకా లాగకుండా సంయమనం పాటించడం మేలు. పీఆర్సీ విషయానికి వచ్చినప్పుడు 23 శాతానికి మించి ఇచ్చేది లేదని భీష్మించుకోవడం, హెచ్‌ఆర్‌ఏను కూడా తగ్గించడం ఉద్యోగులకు సహజంగానే మింగుడుపడటం లేదు. పాత డీఏ బకాయిలను కూడా కలుపుకుని 23 శాతం ఇస్తామని చెప్పడం ఉద్యోగులకు పుండు మీద కారం రాసినట్టయింది. ఉద్యోగసంఘాల నాయకులు మొదట్లో కొంత మెత్తబడినా కిందిస్థాయి ఉద్యోగుల నుంచి ఒత్తిడి పెరగడంతో స్వరం పెంచాల్సి వచ్చింది. పీఆర్సీ అంటే వేతన సవరణ. ఐదేళ్లకు ఒకసారి నియమించే పీఆర్సీ వల్ల ఉద్యోగుల జీతాల్లో పెరుగుదల ఉంటుంది. ఇప్పుడు జగన్‌రెడ్డి పాలనలో మొట్టమొదటిసారిగా అమలులో ఉన్న 27 శాతం తాత్కాలిక భృతి కంటే తక్కువ వేతనాలు చెల్లించే పరిస్థితి ఏర్పడింది. ఈ కారణంగానే కొత్త పీఆర్సీ ప్రకారం తమకు జీతాలు చెల్లించవద్దని, పాత జీతాలనే చెల్లించాలని ఉద్యోగులు, ఉపాధ్యాయులు గొంతెత్తాల్సిన పరిస్థితి. ఇటువంటి పరిస్థితి గతంలో ఎప్పుడూ చూడలేదు. వేతనాలు పెరగకపోగా తగ్గడం ఏమిటని ఉద్యోగులు తలలు బాదుకుంటున్నారు. ఉద్యోగసంఘాల నాయకులతో చర్చలు జరపడానికి నియమించిన మంత్రుల కమిటీ హెచ్చరికలు చేయడం మొదలుపెట్టింది. దీంతో ఉద్యోగసంఘాల నాయకులు కూడా స్వరం పెంచారు.

## నరసాపురంలో టీడీపీ పాదయాత్ర

ఏలూరు ఫిబ్రవరి 3 ; పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం ను జిల్లా కేంద్రం కావాలని కోరుతూ టీడీపీ మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టారు దీనిలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే ముదునూరు ప్రసాదరాజు దిష్టిబొమ్మ తో శవ యాత్ర నిర్వహించారు. ఈ యాత్ర ను పోలీసులు అడ్డుకున్నారు. టిడిపి నాయకులకు పోలీసులకు వాగ్వివాదం, తోపులాట జరిగింది.దీంతో టిడిపి నాయకులు పోలీసులు డౌన్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు అనంతరం పట్నంలో ర్యాలీ నిర్వహించారు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న వారికి సంఘీభావం తెలిపారు.

## వాసవి ఆత్మార్పణ దినోత్సవం

ఏలూరు ఫిబ్రవరి 3 ; పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ వాసవి ప్రసిద్ధి పుణ్యక్షేత్రం వాసవి నామస్మరణంతో మారుమ్రోగింది ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవి ఆత్మార్పణ దినోత్సవం పురస్కరించుకుని.. 40 రోజుల వాసవి దీక్షను ఆచరించిన మాలధారులు అమ్మవారికి ఇరుముడి సమర్పించి మ్రొక్కలు చెల్లించుకుని దీక్ష విరమించుకున్నారు..102 కలశములతో మహిళలు అమ్మవారి పల్లకితో గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ.. అమ్మవారిని దర్శించుకుని కలశములును సమర్పించారు అమ్మవారికి ప్రత్యేక అభిషేకములు అర్చనలు నిర్వహించారు.. ఆలయ ప్రాంగణంలో 102 హోమాలతో మహాయాగంలో 40 రోజుల వాసవి దీక్ష పరులు పాల్గొని యాగం నిర్వహించారు.. అదేవిధంగా పెనుగొండ వాసవి శాంతి ధామ్ లో రిషి గోత్ర సువర్ణ మందిరంలో 102 అడుగుల పంచలోహ విగ్రహం ప్రాంగణంలో పెద్ద ఎత్తున మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అమ్మవారిని దర్శించుకునేందుకు కర్ణాటక ,కోయంబత్తూర్, బెంగళూరు, కేరళ ,తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున విచ్చేసారు.. వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు

## సమ్మెకు సై అంటున్న విద్యుత్ ఉద్యోగులు

రామచంద్రపురం తూర్పుగోదావరి జిల్లా రామచంద్రపురం నియోజవర్గం రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ఉద్యోగుల జీతాల పట్ల, పి ఆర్ సి విధానం పై రామచంద్రపురం లో ఉన్న స్వాతంత్ర సమరయోధులు విగ్రహాలకు పూలమాలలు వేసి అనంతరం నిరసనను తెలియజేస్తూ మెమోరండం ను సమర్పించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దాట్ల శ్రీధర్ వర్మ, జేఏసీ చైర్మన్ ఎమ్.ఎస్.వి వెర్రియ్య, జిల్లా జేఏసి వైస్ చైర్మన్ జి జే సుధాకర్, కన్వీనర్ రాజ్ కుమార్ మరియు డివిజన్ నాయకులు సభ్యులు హాజరయ్యారు. డి ఎ బకాయిలు చెల్లించాలని, ఈపీఎఫ్ టూ జిపిఎఫ్ అమలు చేయాలని, విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణను నిలుపుదల చేయాలని, విద్యుత్ ఉద్యోగులకు అపరిమిత మెడికల్ పాలసీ తీసుకురావాలని, కరుణ తో చనిపోయిన ఉద్యోగస్తుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టాలని, పి ఆర్ సి కమిటీ వేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు. విద్యుత్తు ఉద్యోగులందరూకు జీతభత్యాలు, పి ఆర్ సి ల పై అభద్రతా భావాన్ని తొలగించి తగిన న్యాయం చేయాలని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్. అనిల్ కుమార్, వళ్ళు గోవింద్ రాజు, ఉదయ్, చిట్టి బాలు, వి అప్పారావు, రవి, చెల్లుబోయిన శ్రీనివాసు, కాకి శ్రీను, ఎన్ అప్పారావు, వీ శ్రీనివాసు, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# చింతామణి అన్నది ఆనాటి తరం నాటకం

### దానిని నిషేధించడంలో ఔచిత్యమేమిటో

### హైకోర్టు సూచనలతో విరమించుకుంటే మంచిది

అమరావతి,ఫిబ్రవరి3(: చింతామణి నాటక నిషేధాన్ని ఎపి హైకోర్టు తప్పుపట్టింది. నిజానికి ఓ పాత్రలో ఔచిత్యం లోపిస్తేనో..లేదదా మూలానికి భిన్నంగా అభినయిస్తే దానిపైన చర్యలు తీసుకోవాలి. అలా కాకుండా మొత్తంగా నాటకాన్ని నిషేధించడం సరికాదు. నాటకాలు, కావ్యాలు, రచనలు ఏవైనా కాలమాన పరిస్థితులను బట్టి పుట్టుకుని వస్తాయి. రచయితలు ఆనాటి సమాజంలో ఉన్న కుళ్లును ఎండగట్టే ప్రయత్నంలో చేసిన రచనలు ఆనాటి సామాజిక పరిస్థితులకు అనుగుణంగాచేసినవిగా చదివి ఊరుకోవాలి. కానీ వాటిని ముందు వేసుకుని తమ కులాన్ని విమర్శించారన్న పేచీకి దిగడం సరికాదు. అలాగే మూలంలో లేని వ్యవహారాలను చొప్పించి నాటకాన్ని అభాసుపాలుచేయడం కూడాదగదు. వివిధ సమస్యలతో ప్రభుత్వం ఉక్కిరిబిక్కిరి అవుతున్న సమయంలో చింతామణి నాటకాన్ని నిషేధిస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించిన తీరుకూడా సరికాదు. ఈ తరానికి చింతామణి నాటకం గురించే తెలియదు. అలాంటిది ఎవరూ కోరకుండానే ఈ నాటకాన్ని నిషేధించారు. నాటకాలు ఆదరణ కోల్పోయి, వాటినే నమ్ముకున్న కళాకారులు అనేక కష్టాలు పడుతున్నా.. వారిని ఆదుకోవాల్సిన ప్రభుత్వం పట్టించుకోదు. చింతామణి నాటకంలోని సుబ్బిశెట్టి పాత్ర వల్ల వైశ్యుల మనోభావాలు దెబ్బతింటున్నాయని ఎవరో చెప్పారని ఈ నాటకాన్ని నిషేధించారు. నిజానికి వరవిక్రయం, కన్యాశుల్కం,చింతామణి వంటి నాటకాలన్నీ సామాజిక దురాచారాలను ఎత్తి చూపుతూ రాసినవే. ఇవన్నీ బహుళ ప్రజాదరణ పొందాయి. నాటక ప్రదర్శనే జరగనప్పుడు ఎవరివో మనోభావాలు దెబ్బతినడం అన్నది ముఖ్యం కాదు. ఒంగోలులో సుబ్బారావు గుప్తాను సొంతపార్టీ వాళ్లే కొట్టడంపై వైశ్యులు ఆగ్రహంగా ఉన్నా ఎందుకు పట్టించుకోలేదో అధికార పార్టీ నేతలు చెప్పాలి. వైశ్యులు పెద్దగా కోరకుండానే చింతామణి నాటకాన్ని నిషేధించారు. తెలుగు రాష్ట్రాల్లో చింతామణి నాటకం గురించి తెలియని వారుండరంటే అతిశయోక్తి కాదు.మహాకవి కాళ్లకూరి నారాయణరావు అప్పటి సామాజిక పరిస్థితుల నేపథ్యంలో ఈ నాటకాన్ని రచించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల వారికి సుపరిచితం. ఎన్నో దశాబ్దాలుగా ఈ నాటకం తెలుగు ప్రజలను ఉర్రూతలూగిస్తోంది. ఈ నాటకం తమ సామాజికవర్గాన్ని కించపరిచేలా ఉందని కొందరు వైశ్యులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఈమేరకు చింతామణి నాటకాన్ని నిషేధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ నిర్ణయంపై మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది. నాటక ప్రియులు మాత్రం అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. చింతామణి తెలుగు నాట ప్రసిద్ధి చెందిన సాంఘిక నాటకం. ఇది ప్రథమాంధ్ర ప్రకరణముగా గుర్తింపుతెచ్చుకుంది. 20వ దశాబ్దంలోని మూడవ దశకంలో సామాజిక సమస్యల ఆధారంగా అప్పటి కవి కాళ్లకూరి నారాయణరావు రచించిన చింతామణి

నాటకం ఊరూరా నేటికీ ప్రదర్శితమవుతూనే ఉంది. ఇది వేశ్యావృత్తి దురాచారాన్ని ఖండించే నాటకం.ఈ నాటకంలో ప్రధాన పాత్రలు చింతామణి, బిల్వమంగళుడు, సుబ్బిశెట్టి, భవానీ శంకరం, శ్రీహర, చిత్ర. వేశ్యావృత్తి, వేశ్యాలోలత వల్ల కలిగే అనర్థాల్ని చింతామణి నాటకం చాటింది. వరకట్న దురాచారంవల్ల జరిగే కష్టనష్టాల్ని వివరించింది. వర విక్రయాన్ని, మద్యం రక్కసి కోరల్లో చిక్కి కొంపలను, ఆరోగ్యాన్ని గుల్ల చేసుకొనే వారి జీవితాల్లోని విషాదాన్ని ఎత్తి చూపింది. మధుసేవ నాటకం ద్వారాను కాళ్ళకూరి చాలా బలంగా చిత్రీకరించారు. రచనాపరంగా, సాహిత్యపరంగా ఈ మూడు నాటకాలూ ఒకదాని కొకటి ఎంతమాత్రం తీసిపోవు. చింతామణి నాటకం కథాంశం ఇదే..చింతామణి వేశ్య. ఆమె తల్లి శ్రీ హరి, చెల్లి చిత్ర.భవాని శంకరుడనే నియోగ బ్రాహ్మణుడు, సుబ్బిశెట్టి అనే వ్యాపారి ఆమె విటులు.ఆమె వారి ఆస్తినంతా అపహరిస్తుంది. 1923 నాల్గవ కూర్పునాటికే సుమారు 446 సార్లు ఈ నాటకం ఆంధ్రరాష్ట్రమంతటా ప్రదర్శించబడింది. ఇందులో వేశ్యల వల్ల ఇళ్లు గుల్లచేసుకున్న వారి గురించిమాత్రమే చర్చించారు.

## ఉద్రిక్తతంగా ఛలో విజయవాడ

విజయవాడ ఛలో విజయవాడ ఉద్రిక్తతంగా మారింది.రాష్ట్రంలో పలు ప్రాంతాల నుంచి విజయవాడకు బయలు దేరిన ఉద్యోగులకు పోలీసుల ఆంక్షలు అడ్డుతగిలాయి.ప్రభుత్వం పాతపిఆర్సీని ప్రకటించాలని కోరుతూ గత కొంత కాలంగా ఉద్యమాలను తీవ్రతరం చేసే విదంగా ఉద్యోగ సంఘాలు ఛలో విజయవాడకు పిలుపునిచ్చాయి.దీంతో ఉబయ గోదావరి జిల్లాల నుంచి పయణమైన ఉద్యోగులను పోలీసులు అడ్డుకున్నారు.తణుకు పట్టణంలో చలో విజయవాడ కార్యక్రమం తరలివెళ్తున్నారనే అనుమానంతో స్థానికంగా కొన్ని ఆర్టీసీ బస్సులను పోలీసులు నిలిపివేశారు. స్థానిక మున్సిపల్ ఆఫీస్ వద్ద ఆర్. టీ. సీ బస్సులను నిలిపివేసిన పోలీసులు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం వద్ద కొంత గందరగోళ పరిస్థితి నెలకొంది.మరోవైపు రైల్వే స్టేషన్ లో కూడా పోలీసులు తనిఖీలు చేసి ఎక్కడిక్కడ అడ్డుకున్నారు.

# రాజ్యాంగాన్ని కాదు కేసీఆర్ ను మార్చే రోజులు దగ్గర పడ్డాయి

## బి ఎస్ పి

ఎమ్మిగనూరు.,ఫిబ్రవరి3(( విభారె) : రాజ్యాంగాన్ని మార్చాలన్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ యొక్క మాటలను వెనక్కి తీసుకోకపోతే తెలంగాణ రాష్ట్ర ప్రజలు కేసీఆర్ ను మార్చే రోజులు దగ్గరపడ్డాయని బహుజన్ సమాజ్ పార్టీ కర్నూలు జిల్లా ఇన్చార్జ్ యం. లక్ష్మీనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి డి. యర్రన్న లు హెచ్చరించారు. గురువారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రాజ్యాంగాన్ని మార్చాల్సిన అవసరం ఉందని ప్రకటించడం పొగరుబోతు ఆబోతు తనానికి నిదర్శనమన్నారు. ప్రపంచ మేధావి ,భారతరత్న ,రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు చిన్న రాష్ట్రాలుగా విభజించితేనే పరిపాలన సులభతరం అవుతుంది అన్న మేరకే ఆంధ్ర నుండి తెలంగాణ విడిపోయిన విషయం కేసిఆర్ గుర్తుంచుకోవాలన్నారు. రాష్ట్రాల విభజన రాజ్యాంగ స్ఫూర్తి కి అనుకూలం గా ఉండడంవల్లే తెలంగాణ రాష్ట్రానికి కేసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాడు అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని వారు హెచ్చరించారు. ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగాలలో భారతదేశ రాజ్యాంగం అతిపెద్దదని లౌకిక, ప్రజాస్వామ్యం,స్వేచ్ఛా, సౌభ్రాతృత్వము , వాక్ స్వాతంత్రం వంటి స్వేచ్ఛాయుత అవకాశం కల్పించిన రాజ్యాంగాన్ని మార్చాలని మాట్లాడడం కెసిఆర్ కు తగదననారు .భారత రాజ్యాంగంలోని మూల సూత్రాల ఆధారంగా తెలంగాణ ఏర్పడిందే? తప్ప కెసిఆర్ పోరాటంతో తెలంగాణ రాలేదన్న విషయాన్ని గ్రహించాలన్నారు. అగ్రవర్ణాల అహంకారం తో మాట్లాడుతున్న కేసీఆర్ కు బహుజనవాదులు ,ప్రజాతంత్రవాదులుత్వరలోనే బుద్ధి చెప్పి ఇంటికి సాగనంపుతారు అని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో బహుజన సమాజ్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు ఆరె కంటి నాగరాజు ,బంగారప్ప, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి ఎద్దుల నాగేష్,ఎమ్మిగనూరు పట్టణం అధ్యక్షుడు కిరణ్ కుమార్, కోశాధికారి బాలరాజు, గోనెగండ్ల మండలం అధ్యక్షుడు హరిక్రిష్ణ, ప్రధాన కార్యదర్శి లక్ష్మన్న, తదితరులు పాల్గొన్నారు.



# దొనకొండ ను ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయాలి

## బొటుకు రమేష్ బాబు ప్రభుత్వానికి సూచన



దర్శి ,ఫిబ్రవరి3(( విభారె) ప్రకాశం పశ్చిమ ప్రాంతాలు నీటి ఎద్దడితో ఇప్పటికీ అలమటిస్తున్నాయి.వలస పోయే పరిస్థితి నుంచి ఇంతవరకు ఆయా ప్రాంతాల ప్రజలకు విముక్తి కలగలేదు.దొనకొండ కేంద్రంగా ప్రత్యేక జిల్లా ఏర్పాటు చారిత్రక అవసరం. వెలిగొండ ప్రాజెక్ట్ ద్వారా దర్శి పశ్చిమ ప్రాంతాలకు కూడా మేలు చేకూర్చాలి. పరిపాలనా సౌలభ్యం కోసం దర్శి రెవిన్యూ డివిజన్ ఏర్పాటు ఎంతో అవసరం. దానికి ఈ ప్రాంత ప్రజలందరూ గౌరవించే దర్శి మాజీ శాసన సభ్యులు స్వర్గీయ నారపుశెట్టి శ్రీరాములు పేరు పెట్టడం సముచితం. ప్రస్తుత ప్రకాశం పశ్చిమ ప్రాంతాలు అయిన దర్శి, కనిగిరి, మార్కాపురం, గిద్దలూరు, యర్రగొండపాలెం నియోజకవర్గాలలోని సుమారు 25 మండలాలతో దొనకొండ జిల్లాకేంద్రంగా స్వాతంత్ర్య సమరయోధుడు, కనిగిరి ప్రాంతానికి చెందిన స్వర్గీయ దర్శి చెంచయ్య పేరిట జిల్లా ఏర్పాటు చారిత్రిక అవసరమని, గిద్దలూరు నియోజకవర్గంలోని ఒకటి రెండు మండలాలను మినహాయిస్తే, మొత్తం మీద గిద్దలూరు, యర్రగొండపాలెం, మార్కాపురం, కనిగిరి, దర్శి నియోజకవర్గాలలోని అన్ని మండలాలకు 'దొనకొండ' చాలా దగ్గరగాను, ప్రయాణానువుగాను ఉంటుందని, ఎక్కువ వ్యయము లేకుండానే, గొప్ప జిల్లా కేంద్రంగా అభివృద్ధి చేయుటకు కావాల్సిన వనరులను కలిగి ఉందని, కనుక ప్రభుత్వము ఈ దిశగా ఆలోచించాలని జనసేన పార్టీ దర్శి నియోజకవర్గ ఇంచార్జి బొటుకు రమేష్ బాబు ప్రభుత్వానికి సూచించారు. అనాదిగా ఎంతో నిర్లక్ష్యానికి గురి అయిన ఈ దర్శి–దొనకొండ ప్రాంతాన్ని అభివృద్ధిచేయాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వ కాలంలో రాష్ట్ర రాజధాని ప్రస్తావన వచ్చిన సందర్భంలో అప్పటి ప్రధాన ప్రతిపక్షముగా వున్న నేటి అధికారపార్టీ దొనకొండని రాజధానిగా సూచనలు చేసినట్లు వార్తలు వచ్చాయని, ఆ రకంగా ఈ ప్రాంత ప్రజలు తమ ప్రాంతం రాష్ట్ర రాజధాని అవుతుందని ఆశించారని, అది జరుగకపోవడంతో తీవ్ర నిరాశకు గురి అయ్యారని అన్నారు. తరువాత గత తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో దొనకొండను పారిశ్రామిక వాడగా అభివృద్ధిచేస్తారు అని ప్రచారంలోకి వచ్చిందని, అది నేటికీ కార్యరూపం దాల్చకపోవడం శోచనీయమని అన్నారు, అదేవిధంగా వెలిగొండ ప్రాజెక్ట్ ద్వారా ఈ ప్రాంతానికి లబ్ధి చేకూరుస్తామని దశాబ్దాల కాలంగా గత ప్రభుత్వాలన్నీ చెప్తూ వచ్చాయని, కానీ ఆ దిశగా కూడా ఎటువంటి పురోగతీ లేకపోవడం ఈ ప్రాంత ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. ప్రస్తుత వైఎస్సార్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మళ్ళీ కొత్త రాజధాని అంశం చర్చకు వచ్చినపుడు ఆ కల నెరవేరుతుందని భావించారని, కానీ అది మూడు రాజధానుల ప్రస్తావనలో తెరమరుగు అయిపోయిందని, ఇప్పుడు మళ్ళీ కొత్త జిల్లాల ఏర్పాటు ప్రతిపాదన వచ్చింది కనుక ఈ ప్రాంత భౌగోళిక పరిస్థితుల దృష్ట్యా, అభివృద్ధి దృష్ట్యా, ఈ ప్రాంతంలో వున్న బ్రిటిష్ కాలం నాటి ఎయిర్పోర్ట్, రైల్వే మార్గం, అనువైన ప్రభుత్వభూములు, ప్రసిద్ధ ప్రాచీన బౌద్ధారామం మొదలగు వనరులదృష్ట్యా, ఇప్పటివరకు రాష్ట్ర రాజాధానిగా కలలు కన్న ఈ ప్రాంత ప్రజానీకానికి కనీసం జిల్లా కేంద్రంగా అన్నా న్యాయం చేయాల్సిన అవసరముందని, ఈ ప్రాంత ప్రజల మనోభావాలు గౌరవించవల్సి ఉ ందని రమేష్ బాబు అన్నారు. దొనకొండలో వున్న వనరులను అభివృద్ధి చేసి, వెలిగొండ ప్రాజెక్ట్ ద్వారా కృష్ణమ్మ నీళ్లు ఇచ్చి, జిల్లాకేంద్రంగా బౌద్ధారామం చందవరంని పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేస్తే, ప్రభుత్వానికి ఆదాయంతో బాటు, ప్రజలకు కావాల్సినన్ని ఉపాధి అవకాశాలు వస్తాయని, ప్రకాశం పశ్చిమ ప్రాంతాల వారిని వలసవెళ్లే దుస్థితినుండి కాపాడినట్లు అవుతుందని, ఇది చారిత్రిక అవసరమని రమేష్ బాబు అన్నారు. ఈ ప్రత్యేక జిల్లాలో ప్రస్తుతమున్న మార్కాపురం రెవిన్యూ డివిజన్ తో బాటు, దర్శిలో మరొక రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తే పరిపాలన సౌలభ్యంతో బాటు, ప్రజలకు అందుబాటులో ఉంటుందని, దానికి ఈ ప్రాంత ప్రజలందరూ గౌరవించే దర్శి మాజీ శాసన సభ్యులు నారపుశెట్టి శ్రీరాములు పేరు పెట్టడం సముచితంగా ఉంటుందని రమేష్ బాబు సూచించారు. అదేవిధంగా జిల్లాకి కనిగిరి నియోజకవర్గం లో పుట్టిన స్వాతంత్ర్య సమరయోధుడు, దక్షిణ భారత దేశంలోనే మొట్టమొదటి రాజకీయ డిటెన్యూ, సంఘ సంస్కర్త అయిన స్వర్గీయ దర్శి చెంచయ్య పేరు పెట్టడం సముచితమని ప్రభుత్వానికి విన్నవించుకొంటున్నానని రమేష్ బాబు అన్నారు. అదేవిధంగా బ్రిటిష్ కాలంలో ఉన్నత ఉద్యోగాన్ని వదిలిపెట్టి, ఈప్రాంతానికి కృష్ణమ్మతల్లి నీళ్లు తీసుకురావడానికి, వెలిగొండ ప్రాజెక్ట్ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి తన జీవితాన్ని దీనికోసమే అంకితం చేసిన అమరజీవి – గిద్దలూరు నియోజకవర్గం, కంభం గ్రామానికి చెందిన స్వర్గీయ కే వీ సుబ్బారెడ్డి పేరుతో వెలిగొండ ప్రాజెక్ట్ కాలువనేర్పాటు చేసి ఈ ప్రాంతానికి లబ్ది చేకూర్చాలని రమేష్ బాబు ప్రభుత్వాన్ని కోరారు.

# కాసిన పద్మనాభం కుటుంబానికి న్యాయం చేయాలి

ఎమ్మిగనూరు ఫిబ్రవరి3(( విభారె) ఎమ్మిగనూరు పట్టణంలో 03 ఫిబ్రవరి బి వి నివాసం సమావేశం నిర్వహించి ప్రసంగిస్తూ.... కృష్ణ జిల్లాలోని పెడన గ్రామంలో నిన్నటి రోజున కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకున్న చేనేత కాశన పద్మనాభం గార్ల కుటుంబానికి ఘన నివాళి అర్పించి ఆత్మహత్య చేసుకున్న చేనేత కుటుంబం కాశన పద్మనాభం గార్ల ఆత్మకు శాంతి చేకూరాలని ఈరోజు స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలో శాంతి ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆత్మహత్య చేసుకున్న చేనేత కాశన పద్మనాభం కుటుంబానికి న్యాయం జరిగే వరకు మాజీ ముఖ్యమంత్రి గౌ శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి అధ్యక్షతన, జాతీయ టిడిపి ప్రధాన కార్యదర్శి గౌ శ్రీ నారా లోకేష్ గారి అధ్యక్షతన, ఎమ్మిగనూరు నియోజకవర్గం టిడిపి తరపున అన్ని విధాలా అండగా ఉంటామని పత్రికా ముఖంగా తెలియజేయడం జరిగినది. నిన్నటి రోజున కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మొండి చేయి చూపించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బడ్జెట్ లో ఒక్క రూపాయి కూడా కేటాయించకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైసిపి ప్రభుత్వం ముఖ్యమంత్రి, మంత్రులు, వైసిపి ఎంపీలు నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తున్నారని, కనీసం కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించే దమ్ము కూడా వైసిపి ప్రభుత్వ ముఖ్యమంత్రికి, మంత్రులకు, ఎంపీలకు లేదా అని పత్రికా ముఖంగా ప్రశ్నించారు. భారత దేశంలో ఆదాయం లేని రాష్ట్రంగా, రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నిలిపిన ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కిందని పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో న్యాయ బద్ధంగా తమకు రావాల్సిన ఖఖీఅ అమలుకోసం ప్రభుత్వ ఉద్యోగులు న్యాయ పోరాటాలు చేస్తూ 3వ తేదీ తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమానికి ఎలాగైనా ఆటంకం కలిగించాలి అనే ఉద్దేశంతో ప్రభుత్వ ఉద్యోగులను పోలీసుల సహాయంతో ముందస్తు అరెస్టులు చేసి, తీవ్ర నేరారోపణలు ఎదుర్కొంటున్న ఖైదీల వలే వారిని పోలీస్ స్టేషన్ లో కూర్చోబెట్టడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు చేస్తున్న పోరాటాలకు టిడిపి తరపున సంఘీభావం తెలియజేస్తున్నామని, ప్రభుత్వ ఉద్యోగులకు న్యాయం జరిగే వరకు టిడిపి తరపున అన్ని విధాలా అండగా ఉంటామని పేర్కొన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా కోట్ల రూపాయల జీతాలు వెచ్చించి వందల మంది ప్రభుత్వ సలహాదారులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైసిపి ప్రభుత్వం నియమించుకొని తుగ్లక్ పాలన వలే పరిపాలన కొనసాగిస్తూ ప్రజలకు నూతన సమస్యలు సృష్టించి రాష్ట్ర ప్రజలను ఆ సమస్యల నుండి ప్రక్కదారి పట్టించడానికి ప్రభుత్వ సలహాదారులను ఉపయోగించుకొని డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. వైసిపి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకునే రోజులు దగ్గర పడ్డాయని ప్రభుత్వ ఉద్యోగులే ప్రభుత్వాన్ని సాగనంపే సమయం ఆసన్నమైంది అని పేర్కొన్నారు.



# మతి పోగొట్టే అందాల ఎల్లోరా శిల్పం




2019 లో స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2 తో ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ అనన్య పాండే. బాలీవుడ్ ప్రముఖ స్టార్ చుంకీ పాండే నట వారసురాలిగా ఎంట్రీ ఇచ్చిన అనన్య పాండే కెరీర్ ఆరంభంలోనే మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. మొదటి సినిమాతోనే బాలీవుడ్ లో తనదైన ముద్రను వేయడంతో పాటు స్టార్స్ దృష్టిని ఆకర్షించింది. బాలీవుడ్ లో బ్యాక్ టు బ్యాక్ ఆఫర్లు వస్తున్నాయని భావిస్తున్న సమయంలో అనూహ్యంగా కరోనా వల్ల ఈ అమ్మడి కెరీర్ నాలుగు సినిమాల వద్దే ఆగింది. ప్రస్తుతం చేస్తున్న సినిమాలు విడుదల అయిన తర్వాత మాత్రమే కొత్త సినిమాలకు కమిట్ అవ్వాలనే ఉద్దేశ్యంతో కొత్త సినిమాలేవి ఈ అమ్మడు చేయడం లేదు. ప్రస్తుతం ఈమె చేస్తున్న లైగర్ సినిమా ఆగస్టులో విడుదలకు సిద్దం అవుతుంది. ఆ సినిమా లో ఈ అమ్మడి అందాల ఆరబోతకు అభిమానులు ఫిదా అవ్వాల్సిందే అంటున్నారు.హీరోయిన్ గా చేసిన సినిమాలు కొన్నే అయినా కూడా ఈఅమ్మడు సోషల్ మీడియా ద్వారా స్టార్ హీరోయిన్ గా గుర్తింపు దక్కించుకుంది. నెట్టింట ఈ అమ్మడి అందాల ఆరబోత రెగ్యులర్ గా వైరల్ అవుతూనే ఉన్నాయి. స్కిన్ షో విషయంలో ఏమాత్రం మొహమాటం లేదు అన్నట్లుగా హాట్ ఫొటోలను షేర్ చేస్తూ వస్తుంది. తాజాగా ఈ అమ్మడు ఎల్లోర శిల్పం ను తలపించే ఫొటోలను షేర్ చేసింది. థైస్ బ్యూటీతో పాటు క్లీ వేజ్ షో ను చేస్తూ.. ఎక్స్ పోజింగ్ కు మరో లెవల్ అన్నట్లుగా ఈ అమ్మడు ఈ పొటోలను షేర్ చేసి ప్రతి ఒక్కరికి కూడా షాక్ ఇచ్చింది. ఈ స్థాయి ఎక్స్ పోజింగ్ చేస్తే ఎవరైనా ఫిదా అవ్వాల్సిందే.. ప్రతి ఒక్కరి మతులు పోవాల్సిందే అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.ఇండస్ట్రీలో వారసత్వం తో అడుగు పెట్టిన ఈ అమ్మడు సొంత ప్రతిభతోనే గుర్తింపు దక్కించుకునేందుకు ప్రయత్నాలు చేస్తుంది. అనూహ్యంగా ఈఅమ్మడికి దక్కిన లైగర్ ఛాన్స్ ఈమె కెరీర్ ను మార్చేయ బోతుంది. పూరి జగన్నాద్ దర్శకత్వంలో విజయ్ దేవరకొండ హీరోగా కరణ్ జోహార్ మరియు ఛార్మిలు కలిసి పూరితో ఈ సినిమాను నిర్మిస్తున్నారు. రియల్ హీరో మైక్ టైసన్ ఈ సినిమాలో నటించడం వల్ల లైగర్ సినిమా పై ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఇండియన్ సినీ అభిమానుల దృష్టి ఉంది. లైగర్ సినిమా చిత్రీకరణ ఇప్పటికే పూర్తి అవ్వాల్సి ఉన్నా కరోనా వల్ల వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు చివరి షెడ్యూల్ ను మొదలు పెట్టాలనుకున్న సమయంకు కరోనా థర్డ్ వేవ్ మొదలు అయ్యి మళ్లీ వాయిదా వేశారు. ఈనెల చివర్లో లేదా వచ్చే నెలలో లైగర్ సినిమా షూటింగ్ ను పునః ప్రారంభించే అవకాశం ఉంది. లైగర్ మాత్రమే కాకుండా ప్రస్తుతం ఈ అమ్మడు మరో బాలీవుడ్ సినిమాలో కూడా నటిస్తుంది.

# 'నారప్ప' దర్శకుడితో బాలకృష్ణ?

'అఖండ'కు ముందువరకూ బాలకృష్ణ వరుస సినిమాలు చేసుకుంటూ వచ్చినప్పటికీ ఆ సినిమాలు అంతగా ఆయనకి కలిసి రాలేదు. బాలకృష్ణతో పాటు ఆయన అభిమానులు చాలా కాలంగా వెయిట్ చేస్తున్న హిట్ 'అఖండ'తోనే దక్కింది. దాంతో ఇప్పుడు బాలకృష్ణ మంచి జోరుమీద ఉన్నారు. ఆయన తాజా చిత్రం గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఉండనుంది. ఈ నెల 16వ తేదీ నుంచి ఈ సినిమా రెగ్యులర్ షూటింగు మొదలుకానుంది. రాయలసీమ నేపథ్యంలో ఈ కథ నడుస్తుందనే టాక్ బయటికి రావడంతో అభిమానులందరిలో ఆసక్తి మొదలైంది.ఈ నేపథ్యంలోనే శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో బాలకృష్ణ ఒక సినిమా చేయనున్నట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సినిమాకి దిల్ రాజు నిర్మాతగా వ్యవహరించనున్నారని అంటున్నారు. 'కొత్త బంగారులోకం' సినిమాతో శ్రీకాంత్ అడ్డాలను దర్శకుడిగా పరిచయం చేసింది దిల్ రాజునే. ఆ తరువాత కూడా ఈ ఇద్దరూ కలిసి 'సీతమ్మవాకిట్లో సిరిమల్లె చెట్టు' సక్సెస్ ను అందుకున్నారు. అప్పటి నుంచి ఇద్దరి మధ్య మంచి సాన్నిహిత్యం ఉంది. అందువల్లనే ఒక పవర్ఫుల్ సబ్జెక్ట్ ను శ్రీకాంత్ అడ్డాల తయారు చేసుకుని వెళ్లి దిల్ రాజుకు వినిపించాడట.ఈ కథకి బాలకృష్ణ గారు అయితేనే కరెక్ట్ .. ఆయన చేస్తేనే బాగుంటుందని భావించిన దిల్ రాజు ఆయనను బాలకృష్ణ దగ్గరికి పంపించాడట. కథ వినగానే బాలకృష్ణ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని అంటున్నారు. అలాగని గోపీచంద్ మలినేని దర్శకత్వంలోని సినిమాను పూర్తిచేయగానే బాలకృష్ణ ఈ ప్రాజెక్టుపైకి వస్తారని చెప్పలేం. ఎందుకంటే ఎన్టీఆర్ సినిమా పూర్తి చేసిన తరువాత బాలకృష్ణతో చేయాలనే ఆలోచనలో కొరటాల వున్నారు. ఇక ఆల్రెడీ బాలకృష్ణకి కథ చెప్పి ఓకే అనిపించేసుకుని అనిల్ రావిపూడి ఉన్నారు. మరో వైపున 'అఖండ' సీక్వెల్ కి బోయపాటి ఎక్కువ సమయం తీసుకోడనే టాక్ వినిపిస్తోంది.ఈ నేపథ్యంలో శ్రీకాంత్ అడ్డాలతో బాలకృష్ణ చేయడానికి చాలా సమయం పట్టేదిలానే ఉంది. మరి అప్పటివరకూ వేచి ఉండటం కష్టమే కనుక ఈ లోగా మరో హీరోతో .. మరో కథతో శ్రీకాంత్ అడ్డాల సెట్స్ పైకి వెళ్లే అవకాశాలు ఉన్నాయి. ఇటీవల శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో వచ్చిన 'నారప్ప'కి మంచి టాక్ వచ్చింది. అయితే అది రీమేక్ కావడం వలన పైగా ఓటీటీలో రావడం వలన శ్రీకాంత్ అడ్డాలకి ఒరిగిందేమీ కనిపించలేదు. అందువలన సాధ్యమైనంత త్వరగా ఒక హిట్ కొట్టాలనే పట్టుదలతో ఆయన ఉన్నాడు. ఆయన నిరీక్షణ త్వరలో ఫలిస్తుందేమో చూడాలి.




# ప్రభాస్ ని ఫాలో అవుతున్న చరణ్..?



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ఇప్పటికే 'ఆర్.ఆర్.ఆర్' 'ఆచార్య' వంటి రెండు సినిమాలను విడుదలకు సిద్ధం చేసారు. ప్రస్తుతం శంకర్ దర్శకత్వంలో చఖీఅ15 అనే పాన్ ఇండియా మూవీ షూటింగ్ లో పాల్గొంటున్నారు. దీని తర్వాత జెర్సీ ఫేమ్ గౌతమ్ తిన్ననూరితో చరణ్ తన 16వ సినిమా చేయడానికి రెడీ అవుతున్నారు. డిఫెరెంట్ జోనర్స్ లో వేటికవే ప్రత్యేకంగా ఉండేలా కథలను ఎంచుకుంటూ మెగా ఫ్యాన్స్ ని ఆశ్చర్యపరుస్తున్నారు. చెర్రీ లైనప్ చూస్తుంటే డార్లింగ్ ప్రభాస్ ని ఫాలో అవుతున్నట్లు కనిపిస్తోంది.రాజమౌళి దర్శకత్వంలో 'బాహుబలి' సినిమా తర్వాత వచ్చిన పాన్ ఇండియా క్రేజ్ ని కాపాడుకునేలా ప్రభాస్ స్క్రిప్ట్ సెలెక్ట్ చేసుకుంటున్నారు. విభిన్నమైన జోనర్స్ లో వరుసగా పాన్ ఇండియా ప్రాజెక్ట్స్ లైన్ లో పెడుతున్నారు. రామ్ చరణ్ కూడా 'ఆర్.ఆర్.ఆర్' మూవీ తర్వాత నేషనల్ వైడ్ క్రేజ్ తెచ్చుకునే అవకాశం ఉంది. దీంతో రాబోయే సినిమాలను కూడా భారీ స్థాయిలో ప్లాన్ చేసుకుంటున్నారు. అయితే ప్రభాస్ చేస్తున్న 'ప్రాజెక్ట్ ఐ' – చరణ్ చేయబోయే 'చఖీఅ16' సినిమాలు సిమిలర్ సబ్జెక్టుతో తెరకెక్కనున్నాయనే రూమర్స్ వినిపిస్తున్నాయి.నాగ్ అశ్విన్ దర్శకత్వంలో ప్రభాస్ నటించే చిత్రాన్ని సైన్స్ ఫిక్షన్ – సోషియో ఫాంటసీ జోనర్ లో తెరకెక్కిస్తున్నారని టాక్ ఉంది. భారీ బడ్జెట్ తో హై టెక్నికల్ వాల్యూస్ తో పాన్ వరల్డ్ మూవీగా తీర్చిదిద్దుతున్నారు. అయితే ఇందులో టైమ్ ట్రావెల్ కాన్సెప్ట్ ఉంటుందని.. గౌతమ్ – చరణ్ కలిసి చేసే సినిమా కూడా అదే కాన్సెప్ట్ తో రాబోతున్నట్లు పుకార్లు పుట్టుకొచ్చాయి. ఒకే కాన్సెప్ట్ తో ఉన్నప్పటికీ ఎవరి విజన్ వాళ్ళకి ఉంటుందని అంటున్నారు.రామ్ చరణ్ తో చేయబోయేది పాన్ ఇండియా మూవీ అని.. నిజానికి ఇది అంతకంటే పెద్దదని దర్శకుడు గౌతమ్ తిన్ననూరి పేర్కొన్నారు. ఇదొక యాక్షన్ ఫిలిం అని స్పష్టం చేసారు. యూవీ క్రియేషన్స్ బ్యానర్ మీద ప్రభాస్ సన్నిహితులు వంశీ – ప్రమోద్ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్ తో ప్లాన్ చేస్తున్నారు. ఒకవేళ ఇది డార్లింగ్ చేసే 'ప్రాజెక్ట్ కె' ను పోలి ఉంటే యూవీ టీమ్ బ్యాంక్ రోలింగ్ చేయడానికి ముందుకు రాకపోవచ్చు. సో చఖీఅ16 ఒక సరికొత్త సబ్జెక్టుతో రాబోతుందని చెప్పవచ్చు.

# కోహ్లి వందో టెస్ట్ కోసం భారీ ఏర్పాట్లు.. కనఫర్మ్ చేసిన బీసీసీఐ బాస్



టీమిండియా కెప్టెన్సీ అంశం కారణంగా బీసీసీఐ–కోహ్లిల మధ్య గ్యాప్ వచ్చిందన్న పుకార్లు షికార్లు చేస్తున్న నేపథ్యంలో బీసీసీఐ బాస్ గంగూలీ వాటికి చెక్ పెట్టే ప్రయత్నం చేస్తున్నాడు. ఇందులో భాగంగా కోహ్లి 100వ టెస్ట్ మ్యాచ్‌ను చిరస్మరణీయంగా మార్చి, తమ మధ్యలో ఎలాంటి విభేదాలు లేవన్న సంకేతాలు పంపడంతో పాటు కోహ్లిని వ్యక్తిగతంగా ఖుషీ చేసేందుకు భారీ ఏర్పాట్లు చేస్తున్నాడు. శ్రీలంకతో స్వదేశంలో జరగబోయే టెస్ట్ సిరీస్‌లో కోహ్లి తన వందో టెస్ట్ మ్యాచ్‌ను ఆడాల్సి ఉండగా.. ఆ మ్యాచ్‌ను పింక్ బాల్ టెస్ట్(డే అండ్ నైట్ టెస్ట్)గా మార్చి కోహ్లి కెరీర్‌లో ప్రత్యేకంగా గుర్తుండిపోయేదిగా మలచాలని గంగూలీ స్కెచ్ వేశాడు. ఈ విషయాన్ని అతనే స్వయంగా మీడియా ముందుకు వచ్చి ప్రకటించారు. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం.. ఫిబ్రవరి 25న బెంగళూరు వేదికగా జరగాల్సిన టెస్ట్ మ్యాచ్ కోహ్లికి వందో టెస్ట్ కానుంది. ఈ మ్యాచ్‌ను సకల హంగూ ఆర్భాటాలతో నిర్వహించాలని బీసీసీఐ ప్రణాళికలు సిద్ధం చేస్తుంది.ఇదిలా ఉంటే, విండీస్‌తో పరిమిత ఓవర్ల సిరీస్ అనంతరం ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు శ్రీలంక జట్టు భారత్‌లో పర్యటించనుంది. ఈ పర్యటనలో లంకేయులు టీమిండియాతో 2 టెస్టులు, 3 టీ20లు ఆడాల్సి ఉంది. ఫిబ్రవరి 25న తొలి టెస్ట్(బెంగళూరు), మార్చి 5న రెండో టెస్ట్(మొహాలి), మార్చి 13, 15, 18 తేదీల్లో 3 టీ20లు జరగాల్సి ఉన్నాయి. అయితే, ఒక్క బెంగళూరు టెస్ట్ మినహా మిగతా షెడ్యూల్‌లో మార్పులు జరిగే అవకాశం ఉందని గంగూలీ సూచనప్రాయంగా వెల్లడించాడు. దేశంలో కోవిడ్ పరిస్థితులు అలాగే షెడ్యూల్‌లో మార్పుపై లంక క్రికెట్ బోర్డు అభ్యర్ధనను పరిగణలోకి తీసుకుని త్వరలో అప్‌డేటెడ్ షెడ్యూల్ ప్రకటిస్తారని తెలుస్తోంది.

### వేలంలో అతడికి ఏకంగా రూ.11 కోట్లు.. అయ్యర్‌కి మరీ ఇంత తక్కువా!

ఐపీఎల్–2022 మెగా వేలంకు సమయం దగ్గరపడుతుంది. ఫిబ్రవరి 12, 13 తేదీల్లో బెంగళూరులో ఐపీఎల్ మెగా వేలాన్ని బీసీసీఐ నిర్వహించనుంది. ఇప్పటికే పాత జట్లు రిటెన్షన్ ప్రక్రియను పూర్తి చేయగా.. కొత్తగా వచ్చిన రెండు జట్లు కూడా ఆటగాళ్లను ఎంపిక చేసుకున్నాయి. ఇక ఈ మెగా వేలంలో 590 మంది క్రికెటర్లు పాల్గొనబోతున్నారు. వేలంలో పాల్గొనే ఆటగాళ్ల జాబితాను బీసీసీఐ ప్రకటించింది.ఇక రానున్న మెగా వేలంలో దక్షిణాఫ్రికా స్టార్ ఆటగాడు ఫాఫ్ డు ప్లెసిస్‌కి అత్యధిక ధర దక్కనుందని మాజీ ఆస్ట్రేలియా స్పిన్నర్ బ్రాడ్ హాగ్ అభిప్రాడ్డాడు. ఆర్సీబీ, కేకేఆర్,పంజాబ్ కింగ్స్, సీఎస్కే అతడి కోసం పోటీ పడతాయి అని హాగ్ అంచనా వేశాడు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190